


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 16 | శనివారం 23 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 16 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 23 SATURDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00

### జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

## కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

**జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న**

**రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య; ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన**



న్యూఢిల్లీ : తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలతో జైలు పాలైన ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమం త్రులు లేదా రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుల వెనుక ఉన్న అసలు కారణాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన ఉదంతం కారణంగానే ఈ బిల్లులను తీసుకురావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ కేజ్రీవాల్ అరెస్ట్ అయిన వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఉంటే, ఈ రోజు ఈ మార్పులు అవసరం అయ్యేవి కావని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో జరిగిన మనోరమ న్యూస్ కాన్క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని గుర్తుచేశారు. "ఒక ముఖ్యమంత్రి జైల్లో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారా? ఇది ఎలాంటి చర్చో నాకు అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా నైతికతకు సంబంధించిన ప్రశ్న" అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, జైలుకు వెళ్లిన వారు కూడా పదవుల్లో కొనసాగుతారని ఎవరూ ఊహించి ఉండరని ఆయన అభిప్రాయపడ్డారు. తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై వరుసగా 30 రోజుల పాటు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉన్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యాక, రాజీనామా చేసేందుకు నిరాకరించిన విషయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఒక ముఖ్యమంత్రి జైలు నుంచి పాలన సాగించిన ఘటన జరిగింది. మరి రాజ్యాంగాన్ని సవరించాలా, వద్దా? గతంలో బీజేపీ ప్రభుత్వాలు కూడా అధికారంలో ఉన్నాయి, కానీ మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు" అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ నైతికతను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండింటిపైనా ఉంటుందని ఆయన అన్నారు.

### 50 గంటల అరెస్ట్‌తో ఉద్యోగాలే పోతుంటే..

## పీఎం, సీఎంలకు ఊరటా?: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ : తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. "కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం?" అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

## భగవంతుడిని రాజకీయ ఉచ్చులోకి లాగే ఇలాంటి పార్టీ ఉండడం బాధాకరం: ఆనం రామనారాయణ రెడ్డి



అమరావతి: రాష్ట్రంలో హిందూ ధర్మాన్ని, దేవాలయాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం అత్యంత బాధాకరమని, వైసీపీ తమ వైఫల్యాలు, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే దేవుడిపై విష ప్రచారం చేస్తోందని ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజకీయ లబ్ధి కోసం ఆధ్యాత్మిక సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీస్తూ వైసీపీ అధినేత జగన్ సైకో ఆనందం పొందుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి దేవాలయాల పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆనం స్పష్టం చేశారు. తిరుమల శ్రీవారి ఆశీస్సులతో పాలన ప్రారంభించి, అన్ని మతాలను సమానంగా గౌరవిస్తామని ప్రకటించామని గుర్తుచేశారు. అయితే, కనీసం ప్రతిపక్ష హెూదా కూడా దక్కించుకోలేని ఒక పార్టీ, హిందూ మతంపై విశ్వాసం లేని నాయకులు కుట్ర రాజకీయాల్లో భాగంగా హిందువుల మనోభావాలను దెబ్బతీయడం దారుణమని అన్నారు. తమ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి దిగజారుడు ప్రతిపక్షాన్ని ఎన్నడూ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తిరస్కరించి 11 సీట్లకు పరిమితం చేసినా, వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవాలయాల ప్రక్షాళనకు నడుం బిగించిందని ఆనం వివరించారు.

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## రాజకీయ పార్టీల తీరుపై సుప్రీం ఆశ్చర్యం..!



న్యూఢిల్లీ : బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) వివాదంపై సుప్రీం కోర్టులోని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. "డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం" అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి.

### అమరావతిని ఆపాలని చూస్తే..

## ప్రజలే ఛీ కొడతారు: మంత్రి నారాయణ




అమరావతి: కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. "నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారు." అని నారాయణ అన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోంది

**ప్రభుత్వంపై కాకాని తీవ్ర ఆరోపణలు**



అమరావతి: రాష్ట్రంలో యూరియాకు తీవ్ర కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. బస్తాకు రూ. 200 వరకు అదనంగా వసూలు చేస్తూ వ్యాపా రులు రైతులను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందని విమర్శించారు. రైతులు ఎండనకా వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడిందని కాకాని ఆవేదన వ్యక్తం చేశారు. "బూస్టర్ డోస్ సమయంలో యూరియా అందకపోతే పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉంది. కానీ ప్రభుత్వం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు యూరియాను కట్టబెట్టింది" అని ఆయన ఆరోపించారు. ఒకసారి ఎరువుల నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, మరోసారి కొరత ఉందని చెబుతూ ప్రభుత్వం పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తోందని దుయ్యబట్టారు. అసలు ఏ హెూల్‌సేల్ వ్యాపారులకు ఎరువులు సరఫరా చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వేషాలు వేసి, సెట్టింగులు ఏర్పాటు చేసుకుని మాట్లాడటం తప్ప అన్నదాతలకు చేసిందేమీ లేదని కాకాని విమర్శించారు. "రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతే కనీసం సమీక్షలు నిర్వహించిన పాపాన పోలేదు. ఇది రైతుల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం" అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్బీకే) ద్వారా రైతులకు అండగా నిలిచామని, ధరల స్థిరీకరణ నిధితో ఆదుకున్నామని గుర్తు చేశారు. కానీ నేటి కూటమి ప్రభుత్వంలో నేతలు దోచుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇతరుల పథకాలను కాపీ కొట్టడం మినహా చంద్రబాబుకు కొత్తగా ఆలోచించడం తెలియదని కాకాని ఎద్దేవా చేశారు.

# ఎరువులు కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: ఎరువులు, పురుగు మందులు బాపట్ల జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కలిసి అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. కృత్రిమ కొరత లేకుండా చూడాలని, అక్రమ నిల్వలు, అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుంచి కలెక్టర్ వెంకట మురళి హాజరయ్యారు. తదుపరి జిల్లాలోని అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. రుతుపవనాలు ముందుగా రావడం, విస్తారంగా వర్షాలు కురిసి కృష్ణా నది వరద ప్రభావంతో పంటల సాగు విస్తీర్ణం పెరిగిందని మంత్రి, సిఎస్ లకు కలెక్టర్ వెంకట మురళి వివరించారు. జిల్లాలో 76 వేల హెక్టార్లలో పంటల సాగు ప్రారంభమైందన్నారు. ప్రతి ఏటా ఆగస్టులో చేపట్టే పంటల సాగు కంటే అదనంగా 22 వేల 898 హెక్టార్లలో పంటలు వేశారని తెలిపారు. మెట్ట ప్రాంతాల్లో సైతం పంటల సాగు మొదలయ్యిందని వివరించారు. 577 మెట్రిక్ టన్నుల ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని ఆర్ఎస్కె లలో ఉంచామన్నారు. ఐ ఎఫ్ ఎం ఎస్ లో నమోదు చేయకపోయినప్పటికీ రైతుల అవసరార్థం ముందుగానే విత్తనాలు, ఎరువులను రైతులకు పంపిణీ చేశామన్నారు. క్షేత్ర స్థాయిలోనూ పరిశీలన చేశామన్నారు. ప్రైవేట్ దుకాణాలలోనూ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు. రైతులకు యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడానికి వ్యాపారులు ప్రయత్నిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైనన్ని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అన్ని గ్రామాలలో సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. తాసిల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, సబ్ ఇన్స్పెక్టర్ లను కమిటీగా నియమిస్తున్నట్లు చెప్పారు. ఈ కమిటీ గ్రామాలలో పర్యటిస్తుందన్నారు. అక్రమ నిల్వలు, అక్రమ వ్యాపారాలపై పరిశీలన చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వామిత్వ సర్వేలో వేగం పెంచండి.. త్వరగా హక్కు పత్రాలు అందజేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: జిల్లాలో స్వామిత్వ సర్వేపై కలెక్టర్ జె. వెంకట మురళి శుక్రవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో డ్రోన్ సర్వే పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన గ్రామాల్లో హక్కు పత్రాలను త్వరితగతిన పంపిణీ చేయాలని ఆదేశించారు. సర్వేలో తలెత్తే వివాదాలు, అభ్యంతరాలను పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులు లభిస్తాయని, తద్వారా వారు బ్యాంకుల నుండి సులభంగా రుణాలు పొందవచ్చని కలెక్టర్ వివరించారు. పంచాయతీలకు సొంత ఆదాయాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్, బాపట్ల ఆర్డీవో గ్లోరియ, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి, డీపీవో ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: బాధిత మహిళలు సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా అందించే సేవలు సద్వినియోగం చేసుకుని న్యాయపరమైన, చట్ట పరమైన సేవలు, కౌన్సిలింగ్, వైద్యం వంటి సేవలను పొందవచ్చునని జిల్లా ఎస్పీ తుషార్ డూడి బాపట్ల జిల్లా ప్రజలకు తెలియపరిచారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం గేటు సమీపంలో ఉన్న సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వహిస్తున్న విధుల గురించి, బాధిత మహిళలకు అందిస్తున్న సదుపాయాలు గురించి ఆరా తీశారు. మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు, సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా మహిళలకు అందించే సేవల గురించి ప్రజలకు అవగాహన కలిగించేందుకు



తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ పరిశీలనలో భాగంగా బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించడం జరిగిందన్నారు. సిబ్బందితో మాట్లాడి వారి వారి సమస్యల గురించి, మహిళలకు కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత బాలికలు మహిళలకు వైద్య సేవలు, పోలీస్ సేవలు, కౌన్సిలింగ్ , న్యాయ సేవలు, తాత్కాలిక సేవలు అందుబాటులో



ఉన్నాయన్నారు. బాలికలకు/మహిళలకు ఏదైనా సమస్య ఉంటే తక్షణ సహాయంగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఇక్కడ సిబ్బంది తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసి కావాల్సిన కౌన్సిలింగ్ ఇప్పించి సంబంధిత డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తారన్నారు. వీరిలో వైద్య రంగానికి, న్యాయ రంగానికి, పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది మరియు ఇతర సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో కానీ ప్రైవేటు ప్రదేశాల్లో కానీ హింసకు గురైన మహిళలకు బాలికలకు బాసటగా ఈ సఖీ వన్ స్టాప్ సెంటర్ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ నారాయణ, మహిళ పిఎస్ సిఐ శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సీఐ రాంబాబు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల పై రాజకీయ కక్ష సాధింపులకు గురిచేస్తే సహించేది లేదు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించే ఆశావర్కర్ల పై రాజకీయ కక్ష సాధింపు చర్యలను సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎమ్.వెంకటేశ్వరమ్మ తీవ్రంగా ఖండించారు. వెంకాయమ్మను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం యూనియన్ నాయకులు ఎపికెట్ల పిహెచ్ సి వద్ద నిరసన వ్యక్తం చేశారు. అప్పికట్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్ గా గత 20 ఏళ్లుగా పనిచేస్తున్న మద్దిబోయిన వెంకాయమ్మ ను రాజకీయ నాయకులతో పాటు అధికారులు సైతం వేధిస్తూ పదేపదే షోకాజు నోటీసులు పంపుతూ వృత్తిపరంగానే గాక మానసికంగా ఆమెను హింసకు గురి చేస్తున్నారన్నారు. అధికారులు వెంకాయమ్మ కు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. జిల్లాలో ఆశా వర్కర్లను రాజకీయ కక్ష సాధింపు చర్యలతో అధికారులు వేధిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఆశ వర్కర్లకు సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. ఆశాలనుఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లను ఐక్యం చేసి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్. విజయమ్మ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె. శరత్, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు వి.వెంకటేశ్వరమ్మ, కృష్ణవేణి, రాహేలు, మహాలక్ష్మి,స్వాతి, పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# ఇండియన్ లాయర్స్ అసోసియేషన్' రాష్ట్ర సదస్సులను విజయవంతం చేయాలి




రాయల్ జర్నలిజం (రేపల్లె) ఆగష్టు 22: ఆగష్టు 30, 31వ తేదీల్లో గుంటూరులోని "శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం" నందు జరగనున్న "ఇండియన్ లాయర్స్ అసోసియేషన్" రాష్ట్ర సదస్సులను న్యాయవాదులు, ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సీనియర్ న్యాయవాది మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది దారం సాంబశివరావు, రేపల్లె పట్టణ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెండు వెంకట సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణం న్యాయస్థానాల ప్రాంగణంలో రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను మానవ హక్కులను పరిరక్షించుకోవలసినటువంటి బాధ్యత న్యాయవాదులపై ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు, అట్టడుగు వర్గాలకు న్యాయం అందించడానికి న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేయవలసినటువంటి ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. సదస్సుకు రాజ్యాంగ నిపుణులు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు న్యాయమూర్తులు హాజరవుతారని తెలియజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు దోవా రమేష్, రాంజీ, దాసరి శ్రీవల్లి, కట్టుపల్లి మేరీ, కర్ర ప్రతాప్, జమీర్, మునిపల్లి సుబ్బయ్య, పి నాగాంజనేయులు, రేవు నాగరాజు, పమిడిపాటి భూషణం, ఒడుగు రాంబాబు, బడుగు ఫణికుమార్, క్రాంతి పాల్గొన్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముద్దాయి అరెస్ట్....



రాయల్ జర్నలిజం (బల్లికురవ) ఆగష్టు 22:
వరుస దొంగతనాలకు పాల్పడుతున్న పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణానికి చెందిన అంతర్రాష్ట్ర ముద్దాయి కత్తి రవికుమార్ ను శుక్రవారం ఉదయం 10.30 గంటల సమయం లో గొర్రెపాడు %౩% రోడ్ వద్ద బల్లికురవ ఎస్.ఐ వై.నాగరాజు అరెస్ట్ చేసినట్లు సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్ట్ కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆగష్టు 5వ తేది రాత్రి బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో రామాంజనేయపురం గ్రామంలోని ఓ ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు 32 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు దొంగిలించినారని పిర్యాదు రావడంతో తక్షణం బల్లికురవ ఎస్ఐ కేసు నమోదు చేశామన్నారు. బల్లికురవ మండలం రామంజనేయపురం గ్రామం లో జరిగిన దొంగతనం ను ప్రతిష్టాత్మకంగా తీసుకొని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డీఎస్పీ జీ.రామాంజనేయలు సూచనలతో సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు గారి స్వీయ పర్యవేక్షణలో బల్లికురవ ఎస్ఐ వై.నాగరాజు, సంతమాగులూరు ఎస్ఐ ఏమ్.పట్టాభిరామయ్య వారి సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ముద్దాయిని చాకచాక్యంగా అరెస్ట్ చేయతం జరిగిందని అన్నారు. ముద్దాయి పల్నాడు జిల్లా, నర్సరావుపేట పట్టణానికి చెందిన నాగేశ్వరరావు(లేటు) కుమారుడు కత్తి రవికుమార్ తన తల్లిదండ్రులు అతని చిన్నతనంలోనే చనిపోగా, 18 సంవత్సరాల వయస్సు నుండి దుర్వేశనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడని, దొంగతం కేసులలో పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా బెయిల్ పై వచ్చి మరల దొంగతనాలు చేస్తున్నాడు. 2025 మార్చి నెలలో జైలు నుండి బయటకు వచ్చి వెస్ట్ గోదావరి జిల్లా పెదపాడు ఏరియాలో దొంగతనాలు చేయగా పెదపాడు పోలీస్ వారు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ది:01.08.2025 తేదిన బెయిల్ పై జైలు నుండి బయటకు వచ్చి 04.08.25 తేది న నాదెండ్ల, ది:05.08.2025 తేది బల్లికురవ 15.08.2025 తేది రాజానగరం, 17.08 .20 25 తేది కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతనాలకు పాల్పడినాడని, బాపట్ల జిల్లా బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలో 32 గ్రాముల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి వస్తువులు దొంగిలించిన కేసు, పల్నాడు జిల్లా నాదెండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 30 గ్రాముల బంగారు ఆభరణాలు దొంగిలించిన కేసు, పల్నాడు జిల్లా దాచేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎ పి 07-సి క్యూ- 3397 నంబరు మోటార్ సైకిల్ దొంగిలించిన కేసు, తూర్పుగోదావరి జిల్లా రాజా నగరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏపీ 39-జి-2525 నంబరు మోటార్ సైకిల్ దొంగిలించిన కేసు, కర్నూలు జిల్లా తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో 40 గ్రాముల బంగారు ఆభరణాలు, 200 గ్రాముల వెండి వస్తువులు దొంగిలించిన కేసు లను చేధించి ముద్దాయి



నుండి 13 లక్షల విలువ గల బంగారు, వెండి వస్తువుల, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లుగా ఆయన తెలిపారు. ముద్దాయిని అరెస్ట్ చేసి దొంగిలించబడిన సొత్తును స్వాధీన పరచుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, బల్లికురవ ఎస్ఐ నాగరాజు, సంతమాగులూరు ఎస్ఐ పట్టాభిరామయ్య, వారి సిబ్బందిని బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయలు, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి లు అభినందించారు.

# వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తాం

## జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: జిల్లాలో ఎస్సీ ఎస్టీ మరియు ప్రతిభవంతుల సమస్యలు పరిష్క రించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ, విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెరిఫికేషన్‌లో తొలగించిన వికలాంగుల పింఛన్ దారులకు మరో అవకాశం కల్పిస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులు పెన్షన్ల కొరకు మండల ఎంపీడిఓలు, మున్సిపల్ కమీషనర్ల దగ్గర అప్పీల్ చేసుకో



వచ్చున్నారు. విభిన్న ప్రతిభావంతులకు తిరిగి వెరిఫికేషన్ ద్వారా పింఛన్లు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వ ర్రావు, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోగా చెరువులు, పంట కాల్వల కట్టలు భలోపేతం చేయాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఆగష్టు 22: భూగర్భ జల మట్టం జిల్లాలో మరింత పెరిగేలా అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. జల వనరులు, భూగర్భ జలశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో ఆయన సమావేశం నిర్వహించారు. కోస్తా జిల్లాలోనూ భూగర్భ జలమట్టం తగ్గుముఖం పట్టడం పర్యావరణానికి మంచిది కాదని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం కృష్ణానది నుంచి కాల్వలన్నింటిలో నీరు విస్తృతంగా ప్రవహిస్తున్నందున చెరువులను పూర్తిగా నింపాలన్నారు. ఏడాదిలోగా చెరువులు, పంట కాల్వల కట్టలు భలోపేతం చేయాలన్నారు. అలాగే పూడికతీత పనులు వేగంగా చేయాలన్నారు. పంట కాల్వలపై చెక్ డ్యామ్ లు నిర్మించడం ద్వారా భూగర్భ జలాలను పెంచవచ్చున్నారు. అద్దంకి నియోజకవర్గంలోని కొండల అంచుల వద్ద ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, పంట కుంటలు విస్తృతంగా నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులను అనుసంధానిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రానైట్ క్వారీలు, మట్టి, కంకర తవ్వకాల ప్రభావంతో పర్యావరణం సమతుల్యత కోల్పోయి భూగర్భ జలాలు అడుగంటుతున్నా యన్నారు. వాటిని పెంచడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పర్చూరు, చీరాల నియోజకవర్గంలోని మండలాలలో పంట కాల్వల మధ్యలో బోర్లు వేసి భూగర్భ జలాలు పెరగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కృష్ణానది పరివాహక ప్రాంతమైన కొల్లూరు మండలంలోనూ భూగర్భ జలమట్టం తగ్గడంపై ఆరా తీశారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలమట్టం తగ్గుతుందని ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వాటిని అరికడుతూనే భూగర్భ జలాలు పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. బాపట్ల పట్టణం తాగునీటి చెరువు కట్ట బలోపేతం, పూడికతీత పనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకు రూ.ఎనిమిది కోట్ల నిధులతో తయారుచేసిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి తక్షణమే పంపాలన్నారు. ఈ సమావేశంలో జల వనరులశాఖ ఎస్ఈ అబూతలీమ్, భూగర్భ జల శాఖ ఏడి సురేష్, డ్వామా పిడి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ డే రోజు.. పవన్ కళ్యాణ్‌ను సర్‌ప్రైజ్ చేసిన చిరంజీవి, స్పెషల్ మూమెంట్స్..



అమరావతి : మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుగుతున్నాయి. అభిమానులు రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన అన్నయ్యకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన పట్టుదల, కార్యదీక్షతను కొనియాడారు. చంద్రబాబు నాయుడు సైతం చిరంజీవి సేవలను ప్రశంసిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి స్పందిస్తూ, పవన్ కళ్యాణ్ కు ఆశీస్సులు అందజేశారు.%ఇవాళ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు.. తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. మా అన్నయ్యకు శుభాకాంక్షలు అంటూ బ్లడ్ డోనేషన్ క్యాంపులు, రోగులకు పండ్ల పంపిణీ చేయడం, దుస్తులు పంపిణీ చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే సినీ, రాజకీయ, వ్యాపార రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు చిరుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఇటు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా తన అన్నయ్య చిరంజీవికి విషెస్ తెలిపారు.. మెగాస్టార్ దీనిపై స్పందించారు.. ఓ ట్వీట్ చేశారు.'జన సైన్యాధ్యక్షుడికి విజయోస్తు!.. తమ్ముడు కల్యాణ్.. ప్రేమతో పంపిన పుట్టిన రోజు శుభాకాంక్షలు అందాయి. ప్రతీ మాట.. ప్రతీ అక్షరం నా హృదయాన్ని తాకింది. అన్నయ్యగా నన్ను చూసి నువ్వెంత గర్విస్తున్నావో.. ఓ తమ్ముడిగా నీ విజయాల్ని, నీ పోరాటాన్ని నేను అంతగా ఆస్వాదిస్తున్నాను. నీ కార్యదీక్షత, పట్టుదల చూసి ప్రతీ క్షణం గర్వపడుతూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. ఈ రోజు నీ వెనుక కోట్లాదిమంది జనసైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అభిమానుల ఆశీర్వాదం, ప్రేమ నీకు మెండుగా లభిస్తూనే ఉండాలి. ఓ అన్నయ్యగా నా ఆశీర్వచనాలు ఎప్పుడూ నీతోనే ఉంటాయి. నీ ప్రతీ అడుగులోనూ విజయం నిన్ను వరించాలని ఆ భగవంతుడ్ని కోరుకొంటున్నాను' అంటూ ట్వీట్ చేశారు. పవన్ కళ్యాణ్ చిన్నతనంలో ఉన్నప్పుడు చిరంజీవి బర్త్ డే వేడుకలు జరిగాయి.. అప్పుడు కేక్ కట్ చేస్తున్న ఫోటోలను ట్వీట్ చేశారు.'సాధారణ వ్యక్తి నుండి అసాధారణ వ్యక్తిగా ఎదిగి, స్వయంకృషికి పర్యాయపదంగా నిలిచిన, విశ్వంభరుడు, అన్నయ్య, పద్మవిభూషణ్ శ్రీ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు.చిరంజీవిగా ప్రేక్షక లోకాన్ని రంజింపచేసి ధ్రువతారగా వెలుగొందుతున్న మా అన్నయ్య చిరంజీవి గారికి ప్రేమపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన తమ్ముడిగా పుట్టడం ఒక అదృష్టమైతే ఆయన కష్టాన్ని చిన్నప్పటి నుంచి చూస్తూ పెరగడం ఒక గొప్ప అనుభవం... వెల కట్టలేని జీవిత పాఠం. ఒక సాదాసీదా సాధారణ కుంటుంబం నుంచి వచ్చిన చిరంజీవి గారు ఒక అసాధారణ వ్యక్తిగా విజయాలు సాధించి ఎల్లలు దాటి కీర్తిప్రతిష్టలు సాధించడం నాకే కాదు నాలాంటి ఎందరికో స్ఫూర్తి ప్రదాత. చిరంజీవి గారు కీర్తికి పొంగిపోలేదు.. కువిమర్శలకు కుంగిపోనూ లేదు. విజయాన్ని వినమ్రతతోనూ.. అపజయాన్ని సవాలుగా స్వీకరించే పట్టుదల ఆయన నుంచే నేను నేర్చుకున్నాను. అన్నిటిని భరించే శక్తి ఆయన నైజం. అందుకే ఆయన 'విశ్వంభరుడు'..! పితృ సమానుడైన అన్నయ్యకు, మాతృ సమానురాలైన వదినకు ఆ భగవంతుడు సంపూర్ణ ఆయుష్షుతో కూడిన ఆరోగ్య సంపదను ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాను' అంటూ పవన్ కళ్యాణ్ విషెస్ తెలిపారు. తమ్ముడు పవన్ కళ్యాణ్ విషెస్‌పై మెగాస్టార్ స్పందించారు.మెగాస్టార్ చిరంజీవికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా విషెస్ తెలిపారు. 'మెగాస్టార్ చిరంజీవి గారికి 70వ పుట్టినరోజు శుభాకాంక్షలు. సినిమా రంగంలో ఎన్నో విజయాలు సాధించారు. ప్రజలకు సేవ చేయడంలో, దానధర్మాలు చేశారు. ఇది ఎంతోమందికి స్ఫూర్తినిచ్చింది. మీ దాతృత్వంతో, అంకితభావంతో మీరు ఎల్లప్పుడూ ప్రజల జీవితాలను తాకుతూ ఉండాలని కోరుకుంటున్నాను.చిరంజీవి గారు మంచి ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని, మరెన్నో సంవత్సరాలు ఆనందంగా గడపాలని ఆశిస్తున్నాను. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం' అన్నారు.

# విశాఖపట్నం సహా ఈ 12 నగరాల్లో థీమ్‌బేస్డ్ ప్లాన్.. భూముల ధరలకు రెక్కలు!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రధాన నగరాల చుట్టూ థీమ్ ఆధారిత పట్టణాలను నిర్మించాలని యోచిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లోని 1,000 ఎకరాల భూమిని సేకరించి, %×ు%, వైద్యం, పర్యాటకం వంటి రంగాల్లో అభివృద్ధి చేయనున్నారు. విజయవాడ, గుంటూరుతో సహా 12 నగరాల్లో దాదాపు 1,500 ఎకరాల్లో థీమ్ పార్కులు రానున్నాయి. కేంద్రం నుంచి రూ.10 వేల కోట్ల నిధులు ఆశిస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.%ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల చుట్టూ కొత్తగా థీమ్ బేస్డ్ పట్టణాలు, టౌన్‌షిప్‌లు, సిటీస్ నిర్మించాలని ఆలోచన చేస్తోంది. నగరాల్లో జనాభా పెరుగుతుండటంతో.. అందుకు తగిన విధంగా ముందే అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. నీతి ఆయోగ్ ఎంపిక చేసిన గ్రోత్ సిటీల్లో విశాఖపట్నంలో ప్రత్యేకమైన పట్టణాలను నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని కోసం వెయ్యి ఎకరాల భూమిని సేకరించనున్నారు. ఈ విధానాన్ని ఇతర నగరాల్లో కూడా అమలు చేస్తారు.ప్రభుత్వ, ప్రైవేట్ భూములను అధికారులు గుర్తించారు. అక్కడ ఏ సౌకర్యాలు కావాలో %ఘ్రాఖ×ూమీూ% సంస్థ పరిశీలిస్తోంది. "థీమ్ బేస్డ్" ఒక్కో పట్టణం ఒక్కో ప్రత్యేకతతో అభివృద్ధి చెందుతుంది. దీనివల్ల నగరాల్లో జనాభా ఒత్తిడి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ప్రజలకు అన్ని వసతులు అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యం. విశాఖపట్నం చుట్టుపక్కల



ప్రాంతాల్లో కొత్త తరహా పట్టణాలు రాబోతున్నాయి. అనకాపల్లి, విజయనగరం ప్రాంతాల్లో "థీమ్ బేస్డ్" పట్టణాలను, సిటీలను, టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేయనున్నారు. %×ు%, వైద్యం, పర్యాటకం వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ సంస్థలను ఆహ్వానిస్తారు.విశాఖపట్నం జనాభా ప్రస్తుతం 21 లక్షలు దాటింది.. ఇది ఇంకా పెరిగే అవకాశం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త పట్టణాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, జిల్లాల్లో 1,000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూములను గుర్తించారు. భూసమీకరణ పథకం ద్వారా ప్రైవేట్ భూములు సమీకరిస్తారు. అప్పుడు ఈ భూమి యజమానులకు నష్టపరిహారం అందిస్తారు "థీమ్ బేస్డ్" పట్టణాలలో అన్ని సౌకర్యాలు ఉంటాయి. %×ు%, వైద్యం, పర్యాటకం, వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుంది. విజయవాడ, గుంటూరుతో సహా 12 నగరాల్లో థీమ్ ఆధారిత పట్టణాల నిర్మాణం కోసం భూములు సిద్ధం చేస్తున్నారు. దాదాపు 1,500 ఎకరాల భూమిని గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కలుపుకొని ఈ నిర్మాణాలు చేపట్టనున్నారు. తొలి దశలో కాకినాడ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు నగరాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ఈ నగరాలకు అనుబంధంగా థీమ్ బేస్డ్ పట్టణాలు నిర్మిస్తారు. దీని కోసం ల్యాండ్ బ్యాంకును ఏర్పాటు చేస్తున్నారు. నిధుల కోసం పట్టణాభివృద్ధి సంస్థలు లేఔట్లు వేసి స్థలాలు అమ్ముతారు.నీతి ఆయోగ్ సిఫార్సులతో 'అర్బన్ ఛాలెంజింగ్ ఫండ్' కోసం రాష్ట్ర అధికారులు కేంద్రంతో చర్చలు జరుపుతున్నారు. కేంద్రం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.లక్ష కోట్లు కేటాయించింది. దీని ద్వారా థీమ్ ఆధారిత నగర నిర్మాణాలు సులువు అవుతాయని అధికారులు అంటున్నారు. కేంద్రం ఈ నిధులు నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు ఇస్తోంది. ఏపీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకు పైగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ నిధులు వస్తే నగరాలు కొత్తగా తయారవుతాయి అంటున్నారు. అంతేకాదు ఈ థీమ్ బేస్డ్ పట్టణాల చుట్టుపక్కల భూముల ధరలు పెరుగుతాయని భావిస్తున్నారు.

# ఆటో డ్రైవర్ అద్భుతమైన ఆలోచన.. డీజిల్, కరెంట్ ఖర్చు లేకుండా.. డబ్బులు ఆదా

అమరావతి : డీజిల్ ధరలు పెరగడంతో ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసిన డ్రైవర్లకు కరెంట్ బిల్లులు భారంగా మారాయి. అయితే, కాకినాడ జిల్లాకు చెందిన భాస్కరరావు అనే ఆటో డ్రైవర్ ఈ సమస్యకు వినూత్న పరిష్కారం కనుగొన్నారు. తన ఆటోకు సోలార్ ప్యానెల్స్ అమర్చి, కరెంట్ బిల్లుల బాధను తప్పించుకున్నారు. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 8 గంటల పాటు ఆటో నడుస్తుందని ఆయన తెలిపారు.కాలం మారింది, టెక్నాలజీ పెరిగింది.. డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చేస్తున్నాయి. కాలుష్యానికి చెక్ పెట్టడంతో పాటుగా డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో అందరూ ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసిన కొందరు ఆటో డ్రైవర్లకు ఇప్పుడు మరో సమస్య వచ్చిపడింది. డీజిల్ ఖర్చు తగ్గుతుందని ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేస్తే.. ఇప్పుడు కరెంట్ బిల్లుల మోత మోగుతోందట. ఆటోకు ఛార్జింగ్ పెడితే కరెంట్ బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. అయితే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ ఆటో డ్రైవర్ మాత్రం ఈ సమస్యకు చెక్ పెట్టారు.. స్మార్ట్‌గా ఆలోచించి కరెంట్ బిల్లుల ఖర్చు లేకుండా కొత్తగా ప్లాన్ చేశారు.కాకినాడ జిల్లాలోని అచ్యుతాపురానికి భాస్కరరావు ఆటో నడుపుతూ ఉపాధి పొందుతున్నారు. అయితే ఆటోకు డీజిల్ ఖర్చు పెరుగుతోందని భావించి.. మూడు నెలల కిందట ఈ-ఆటోను (ఎలక్ట్రిక్ ఆటో) కొనుగోలు చేశారు. ఆయన ఈ ఆటోను నెల తిప్పగానే.. ఛార్జింగ్ దెబ్బకు కరెంట్ బిల్లు మోత మోగిందట. డీజిల్ ఖర్చు తగ్గుతుందని ఈ-ఆటోను కొనుగోలు చేస్తే కరెంట్ బిల్లు రూపంలో పెద్ద సమస్య వచ్చి పడిందని ఆలోచించారట భాస్కర్‌రావు.. అప్పుడు ఆయనకు ఓ ఐడియా వచ్చింది. కరెంట్ బిల్లు ఖర్చు తగ్గించుకునేందుకు సోలార్ ప్లాన్ చేశారు.తన స్నేహితుడు ఒకరు సోలార్ టెక్నీషియన్‌గా ఉన్నారు.. ఆయన సాయం కోరారు. వెంటనే పిలిచి ఆటో పైభాగాన 48 ఓల్ట్స్, 580 వాట్స్ ఉన్న సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేశారు. ఈ ఆటోను సోలార్ ఆటోగా మార్చేశారు. ఈ సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడానికి రూ.30 వేల ఖర్చు అయ్యిందట.. ఒక్కసారి ఆటోపై ఉన్నసోలార్ ప్యానల్స్‌తో ఛార్జింగ్ చేస్తే చాలు.. ఏకంగా 8 గంటలపాటు ఆటో




నిరంతరాయంగా ప్రయాణించవచ్చట. కరెంట్ బిల్లుల బాధ తప్పుందంటున్నారు.. అయితే వర్షాలు పడే సమయంలో మాత్రం ఇంట్లో ఛార్జింగ్ పెడతానని ఆయన అంటున్నారు. భాస్కరరావు వినూత్నంగా ఆలోచించి ఖర్చుల్ని తగ్గించుకోవచ్చు అని నిరూపించారు.. ఆటో డ్రైవర్లకు కొత్త ఐడియా ఇచ్చారు.

# పార్లమెంట్‌లో భద్రతా లోపం.. ఉలిక్కిపడిన దేశం..!

న్యూఢిల్లీ : శుక్రవారం ఉదయం పార్లమెంటు భవనం వద్ద భద్రతా ఉల్లంఘన చోటు చేసుకుంది. గుర్తు తెలియని ఆగంతుకుడు ఒకరు.. రైల్ భవన్ వైపు నుండి గోడ దూకి, చెట్టు సహాయంతో పార్లమెంట్ భవనం లోపలికి ప్రవేశించడానికి ప్రయత్నించాడు. గరుడ్ గేట్ వరకు చేరుకున్న అతడిని.. అక్కడ విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటి రోజే ఈ ఘటన జరగడం గమనార్హం. దీంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.శుక్రవారం పార్లమెంటు భవనం వద్ద భద్రతా ఉల్లంఘన ఘటన చోటు చేసుకుంది. ఆగంతకుడు ఒకరు శుక్రవారం నాడు.. పార్లమెంటు భవనంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించాడు. ఒక వ్యక్తి గోడ దూకి పార్లమెంటు భవనంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలపారు. అయితే పార్లమెంటు భవనం ఆవరణలో ఉన్న భద్రతా దళాలు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆగంతకుడు శుక్రవారం ఉదయం 6.30 గంటల ప్రాంతంలో చెట్టు సహాయంతో గోడ ఎక్కి పార్లమెంటులోకి ప్రవేశించాడని భద్రతా వర్గాల సమాచారం.అతను రైల్ భవన్ వైపు నుండి గోడ దూకి కొత్త పార్లమెంటు భవనం గరుడ్ గేట్ వరకు చేరుకున్నాడు. అయితే పార్లమెంట్ లోపల ఉన్న భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని పట్టుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటి రోజు ఈ సంఘటన వెలుగులోకి రావడం సంచలనంగా మారింది. ఈ ఏడాది పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 21న ప్రారంభమై ఆగస్టు 21న ముగిశాయి. 32 రోజుల వ్యవధిలో మొత్తం 21 సెషన్లు జరిగాయి.గత సంవత్సరం ఆగస్టులో కూడా ఇలాంటి భద్రతా ఉల్లంఘన సంఘటన జరిగింది. 20 ఏళ్ల ఒక వ్యక్తి గోడ దూకి పార్లమెంటు అనుబంధ ప్రాంగణంలోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. తాజాగా మరోసారి అలాంటి సంఘటనే చోటు చేసుకోవడంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. దీనిపై పెద్ద

# నిరుద్యోగులకు శుభవార్త.. 1,623 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్





హైదరాబాద్: తెలంగాణ నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. వైద్య శాఖలో భారీగా 1623 పోస్టుల భర్తీకి సిద్ధమైంది. త్వరలోనే దీనికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈభర్తీ ప్రక్రియలో స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాన్ని పూర్తి చేయనుంది. వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. దీనిపై హర్షం వ్యక్తం చేయడమే కాక.. మరిన్ని శాఖల్లోనూ ఉద్యోగాల భర్తీకి నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.తెలంగాణలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. త్వరలోనే 1,623 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన వారిలో నిరుద్యోగులు ముందు వరుసలో ఉంటారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో లోపాలు, పేపర్ లీకేజీ వంటి ఘటనలు నిరుద్యోగుల్లో తీవ్ర ఆగ్రహాన్ని మిగిల్చాయి. ఈక్రమంలో వారు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో జాప్యం చేస్తూ వస్తోంది. దీనిపై నిరుద్యోగులు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఆ శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీకి సిద్ధమవుతోంది. ఆ వివరాలు..తెలంగాణ సర్కార్ వైద్య శాఖలో ఉద్యోగాల భర్తీకి రెడీ అవుతోంది. ఇప్పటికే వైద్య శాఖలో వివిధ విభాగాల్లో భారీ ఎత్తున ఉద్యోగాలను భర్తీ చేసి గ్రామీణ వైద్యానికి పెద్ద పీట వేస్తోన్న రేవంత్ సర్కార్.. తాజాగా మరో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో వైద్య చరిత్రలోనే భారీ సంఖ్యలో స్పెషలిస్ట్ వైద్యుల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం రెడీ అవుతోంది. దీనిలో భాగంగా 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ల పోస్టులకు నోటిఫికేషన్ సిద్ధం చేస్తోంది. దీనికి సంబంధించి విధివిధానాలు పూర్తి చేసి నోటిఫికేషన్ విడుదల చేయాలని మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డును ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. దీంతో ఒకటి రెండు రోజుల్లో నోటిఫికేషన్ విడుదల కానుంది అంటున్నారు.వైద్య శాఖలో పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీతో జిల్లా, ఏరియా ఆసుపత్రులతోపాటు కమ్యూనిటీ సెంటర్లలో వైద్య సేవలు మెరుగు పడనున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య శాఖలో సుమారు 8 వేల పోస్టులని భర్తీ చేసిన ప్రభుత్వం... త్వరలోనే మరో 7 వేల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తోంది. ప్రభుత్వం భర్తీ చేయబోయే ఉద్యోగాల వివరాలను గమనిస్తే..

2322 స్టాఫ్ నర్స్
1284 ల్యాబ్ టెక్నీషియన్
732 ఫార్మసిస్ట్
1931 ఎంపీహెచ్ఎస్ ఫీమేల్
48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్
4 స్పీచ్ పాథాలజిస్ట్
607 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు ఉన్నాయి...

అయితే తాజాగా వీటిల్లో పలు పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిషికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ లిస్ట్‌లో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులుండగా.. మరో 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్.. పోస్టులు.. 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే తరహాలో వైద్య శాఖలో ఖాళీగా ఉన్న మిగతా పోస్టులను కూడా భర్తీ.. చేసి వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలానే మిగతా శాఖల్లో కూడా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులు కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డు దారులకు భారీ శుభవార్త..




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు పండగ లాంటి వార్త చెప్పింది. ఒక్కటి కాదు రెండు కాదు ఒకేసారి మూడు శుభవార్తలు చెప్పింది. కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి సెప్టెంబర్ నుండి సన్న బియ్యం పంపిణీ చేయనుంది. దీంతో పాటుగా మరో వారం, పది రోజుల్లోగా వీరికి ఆరోగ్యశ్రీ పథకం కూడా వర్తింపచేయనుంది. సెప్టెంబర్ నుండి రేషన్ కార్డుదారులకు ఉచితంగా ప్రత్యేక రేషన్ బ్యాగులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.%తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. జులై నెలలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించింది. ఈక్రమంలో రాష్ట్రంలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి రేవంత్ సర్కార్ భారీ గుడ్‌న్యూస్ చెప్పింది. వారికి ఒకేసారి మూడు బొనాంజాలు ప్రకటించింది. దీని గురించి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కూడా జారీ చేశారు. ఇక మూడు బొనాంజాల విషయానికి వస్తే.. వీటిల్లో మొదటిది ఏంటంటే.. మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. సెప్టెంబర్ నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కానుంది.దీనిలో భాగంగా సన్నబియ్యం ఇస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి కూడా సెప్టెంబర్ నెలలో సన్నబియ్యం ఇవ్వనున్నారు. దీనితో పాటు వీరికి ఆరోగ్యశ్రీ పథకం కూడా వర్తించనుంది. దీని కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పాత రేషన్ కార్డు దారులతోపాటుగా కొత్తగా రేషన్ కార్డు పొందిన వారికి కూడా త్వరలోనే ఆరోగ్యశ్రీ వర్తించనుంది. మరో వారం గడిస్తే ఇది కొత్త వారికి కూడా అమల్లోకి వస్తుందని సమాచారం.ప్రస్తుతం కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారి పేర్లు ఆరోగ్యశ్రీ వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు. వారం, పది రోజుల్లో ఈ పని పూర్తవుతుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 461 ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు లభిస్తున్నాయి. కొత్తగా కార్డు పొందిన వారు సెప్టెంబర్ నెల నుంచి ఆరోగ్యశ్రీ సేవల్ని పొందేందుకు అర్హులవుతారు. దీని ద్వారా వీరికి 10 లక్షల రూపాయల మేర లబ్ధి చేకూరనుంది.ఈ రెండింటితో పాటు ప్రభుత్వం రేషన్ కార్డుదారులకి మూడో బొనాంజా కూడా ప్రకటించింది. సెప్టెంబర్ నుంచి రేషన్ కార్డుదారులకి ప్రత్యేక రేషన్ బ్యాగులని ఉచితంగా ఇవ్వనున్నారు. పర్యావరణానికి మేలు చేసే, తెల్లని రేషన్ బ్యాగుల ధర బయట రూ.50 నుంచి రూ.70 దాకా ఉంటుంది. అయితే సెప్టెంబర్ నుంచి ప్రభుత్వం వీటిని ఉచితంగానే ఇవ్వబోతుంది. ఇకపై రేషన్ లబ్ధిదారులు ప్రతి నెల ఈ బ్యాగుల్లోనే రేషన్ బియ్యం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ఇప్పటికే ఈ బ్యాగులు రేషన్ డిపోలకు చేరుకున్నాయి. సెప్టెంబర్ 1న ఈ బ్యాగ్ ఇచ్చిన తర్వాతే రేషన్ పంపిణీ ఉంటుందని అంటున్నారు. దీనిపై ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ఈ బ్యాగ్ ఇచ్చినప్పుడు వేలి ముద్ర తీసుకుంటారు. ఆ తర్వాత బియ్యం ఇచ్చే సమయంలో మరోసారి వేలి ముద్ర తీసుకుంటారని అధికారులు చెబుతున్నారు. ఈ బ్యాగులను తప్పకుండా తీసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# తిరుమలలో లడ్డూల విక్రయాల్లో సరికొత్త రికార్డ్..

## ఒక్కరోజులో కోట్ల ఆదాయం, ఎంతో తెలుసా




అమరావతి :తిరుమలలో లడ్డూలకు విపరీతమైన గిరాకీ పెరిగింది. జులై 12న రికార్డు స్థాయిలో 4,86,134 లడ్డూలు అమ్ముడయ్యాయి. తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయంలో ఆగష్టు 28 నుండి 30 వరకు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆగష్టు 22న శ్రీ కామాక్షి అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహిస్తారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.తిరుమలలో లడ్డూలకు భలే గిరాకీ పెరిగింది. ఈ ఏడాది జులై 12న రికార్డు స్థాయిలో లడ్డూలు అమ్ముడయ్యాయి. ఆ రోజు ఏకంగా 4,86,134 లడ్డూలు విక్రయించారు. గతేడాది ఇదే రోజున 3.24 లక్షలు అమ్ముడుకాగా.. దాదాపు 35 శాతం అమ్మకాలు పెరిగాయి. ఒక్కరోజులో లడ్డూల అమ్మకం ద్వారా రూ.2.43 కోట్లు వచ్చాయి. గత జులైలో 1,04,57,550 లడ్డూలు తయారు చేశారు.. ఈ జులైలో 1,25,10,300 లడ్డూలు తయారు చేశారు. లడ్డూల ఉత్పత్తి బాగా పెరిగింది. గత జులైలో 1,04,03,719 లడ్డూలు అమ్ముడు పోయాయి.. ఈ జులైలో 1,24,40,082 లడ్డూలు అమ్ముడు పోగా.. రూ.62.2 కోట్ల ఆదాయం వచ్చింది. అయితే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అధికారులు బఫర్ స్టాక్ కింద 4 లక్షల లడ్డూలు సిద్ధంగా ఉంచారు.‘అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామివారి ఆలయంలో ఆగష్టు 28 నుండి 30వ తేదీ వరకు పవిత్రోత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. పవిత్రోత్సవాలకు ఆగష్టు 27న పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు’ అని తెలిపారు.‘ఆగష్టు 28న ఉదయం 9 గంటలకు యాగశాల పూజ, చతుష్టార్చన, బింబ, మండల, కుంభ ఆరాధనలు, పవిత్ర ప్రతిష్ఠ, సాయంత్రం 6 గంటలకు పవిత్రహోమాలు జరుగనున్నాయి. ఆగస్టు 29న ఉదయం 9 గంటలకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, మూలవర్లకు, ఉత్సవర్లకు, పరివార దేవతాలకు పవిత్ర సమర్పణ, సాయంత్రం 6 గంటలకు నిత్య హోమాలు నిర్వహిస్తారు. ఆగష్టు 30న ఉదయం 6 గంటలకు పవిత్ర విసర్జన, పవిత్ర జల ప్రోక్షణ, మహా పూర్ణాహుతి, పవిత్ర వితరణ, సాయంత్రం 6 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఊరేగింపు జరుగనున్నాయి. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో హరికథలు, సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు’ అని టీటీడీ ప్రకటన విడుదల చేసింది.‘తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఆగష్టు 22వ తేదీన శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి. ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతి పూజ, లక్ష కుంకుమార్చన నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు స్వామి, అమ్మవార్ల తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు’ అని టీటీడీ తెలిపింది.

# కొత్త బిల్లు వెనుక.. మాట వినే డిప్యూటీ సీఎంను సీఎం చేసే కుట్ర ఉందా? ప్రకాశ్ రాజ్ సందేహం



అమరావతి : కేంద్రం పార్లమెంట్లో కొత్త బిల్లు పెట్టింది. ప్రధాని, మంత్రులపై నేరారోపణలు వస్తే తొలగించేందుకు వీలు కల్పిస్తుందీ బిల్లు. దీనిపై నటుడు ప్రకాష్ రాజ్ ఒక ట్వీట్ చేశారు. పవన్ కళ్యాణ్ ఈ బిల్లును సమర్థించారు. కాంగ్రెస్ నేత కన్నయ్య కుమార్ మాత్రం బీజేపీ తన మిత్రపక్షాలను కట్టడి చేసేందుకే ఈ బిల్లు తెచ్చిందని ఆరోపిస్తున్నారు. ఈ బిల్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.పార్లమెంట్ ముందుకు కేంద్రం కీలక బిల్లును తీసుకొచ్చింది.. తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న ప్రధాని, కేంద్ర మంత్రులను తొలగించే బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. ప్రజా ప్రతినిధుల్ని అరెస్టు చేసి 30 రోజులు నిర్బంధిస్తే ఈ చర్య తీసుకుంటారు. కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులను తొలగించడానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. 130వ రాజ్యాంగ సవరణ బిల్లు-2025ను లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అంశంపై నటుడు ప్రకాష్ రాజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు.‘ఒక చిలిపి సందేహం.. మహాప్రభు .. తమరు కొత్తగా ప్రవేశపెడుతున్న బిల్లు వెనుక , మాజీ ముఖ్యమంత్రి కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి కానీ తమ మాట వినకపోతే అరెస్టు చేసి, “మీ మాట వినె ఉపముఖ్యమంత్రిని” ముఖ్యమంత్రి చేసే కుట్ర ఏమైనా ఉందా ??? చ%యిబర్ఘింఎఅఅస్త్ర చఅవషఎఅశ్రీశ్రీ చజూఘితీశ్రీఋఎవత్%’ అంటూ ప్రకాష్ రాజ్ ఈ బిల్లుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రకాష్ రాజ్ పరోక్షంగా ఏపీ రాజకీయాలను ప్రస్తావిస్తూ ట్వీట్ చేసినట్లు చర్చ జరుగుతోంది. కొంతకాలంగా ప్రకాష్ రాజ్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేశారు.. సనాతన ధర్మం, హిందీ భాషపై జనసేనాని చేసిన వ్యాఖ్యలకు ప్రకాష్ రాజ్ కౌంటర్లు ఇచ్చారు. ఈ క్రమంలో ప్రకాష్ రాజ్ పవన్‌ను టార్గెట్ చేశారా అని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కేంద్ర హోంమంత్రి అమిత్ షా బుధవారం లోక్‌సభలో 130వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులపై తీవ్ర ఆరోపణలు వస్తే వారిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు తీసుకొచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 130వ రాజ్యాంగ సవరణ బిల్లు-2025పై స్పందించారు. నేరస్థులకు రాజకీయాల్లో స్థానం ఉండకూడదని.. ఈ బిల్లు ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందంటూ 2025 రాజ్యాంగ సవరణ బిల్లును స్వాగతించారు. పవన్ కళ్యాణ్ ‘ఎక్స్’లో ఒక పోస్ట్ చేశారు. ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యతను చేపట్టేవారు నేరప్రవర్తనలకు దూరంగా ఉండేలా చేసే 2025 రాజ్యాంగ (130వ సవరణ) బిల్లును స్వాగతిస్తున్నాను’ అన్నారు. ‘గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్ళు జైలు నుంచి పాలన సాగించిన సందర్భాలు ఉన్నాయి.. ఈ సవరణతో అలాంటి వాటికి అవకాశం ఉండదు’ అన్నారు.రాజ్యాంగానికి 130వ సవరణ బిల్లును కేంద్రం తీసుకురావడం వెనుక బీజేపీ వ్యూహం ఉందని కాంగ్రెస్ నేత కన్నయ్య కుమార్ ఆరోపించారు. ఎన్డీఏ మిత్రపక్షాలు యూ టర్న్ తీసుకోకుండా అడ్డుకోవడానికే ఈ బిల్లును తెరపైకి తెచ్చారన్నారు. బీజేపీ తన మిత్రపక్షాలను కట్టడి చేయాలని చూస్తోందని.. చంద్రబాబు, నీతీశ్ కుమార్ వంటి నేతలపై ఒత్తిడి పెంచేందుకే ఈ ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు. నీతీశ్ కుమార్, చంద్రబాబు వంటి వారిపై ఒత్తిడి ఉంచాలని బీజేపీ భావిస్తోందన్నారు.

# ఏపీలోని ఆ రెండు కులాలు ఎస్టీల్లోకి.. కేంద్రం కీలక ప్రకటన




అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కులాల మార్పులపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రతిపాదనకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా మద్దతు ఇవ్వలేదని తెలిపింది. బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎంపీ శబరి కోరారు. మరోవైపు, రాష్ట్రంలోని కొన్ని ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయలేదని, పోలవరం ప్రాజెక్టుకు మాత్రం నిధులు విడుదల చేశామని కేంద్రం స్పష్టం చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని కులాలను ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి మార్చాలనే డిమాండ్ ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపింది.. వాటిని ఆమోదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే తాజాగా ఓ రెండు కులాలను ఎస్టీల్లోకి చేర్చాలన్న ప్రతిపాదనలపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. 2017లో డాక్టర్ పీడీ సత్యపాల్‌కుమార్ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం, వాల్మీకి, బోయలు ఏపీలో 25.80 లక్షల మంది ఉన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.ఈ అంశంపై టీడీపీ ఎంపీలు కేశినేని శివనాథ్, అంబికా లక్ష్మీనారాయణ అడిగిన ప్రశ్నకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి దుర్గాదాస్ ఉయికె లోక్‌సభలో కీలక ప్రకటన చేశారు. వాల్మీకి, బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఏపీ పంపిన ప్రతిపాదనలకు రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (%=+×%) మద్దతు ఇవ్వలేదని కేంద్రమంత్రి తెలిపారు. అయితే ఏపీలోని వాల్మీకి, బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ వినిపిస్తోంది. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరి ఈ అంశంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది.. వాల్మీకి, బోయల్ని ఎస్టీ జాబితాలో కలిపే దిశగా ఏపీ ప్రభుత్వం ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాలి.మరోవైపు నంద్యాల టీడీపీ ఎంపీ బైరెడ్డి కూడా శబరి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌ను కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లోని బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. పార్లమెంటులో మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గంలో ఈ కులం వారు ఎక్కువగా ఉన్నారని.. గతంలోనే ఈ విషయాన్ని కేంద్రానికి తెలియజేశామని గుర్తు చేశారు. బేడ బుడగ జంగం కులాన్ని ఎస్సీ జాబితాలో చేర్చడంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నారు. తమ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లినందుకు బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఎంపీ శబరికి ధన్యవాదాలు తెలిపింది.కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు నిధుల విడుదలపై స్పష్టత ఇచ్చింది. పీఎంకేఎస్‌వై- ఏఐబీపీ కింద రాష్ట్రంలోని 8 ప్రాజెక్టులకు 2019 నుంచి 2025 మధ్య ఎలాంటి నిధులు ఇవ్వలేదని కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి లోక్‌సభలో తెలిపారు. గుండ్లకమ్మ, ముసురుమిల్లి ప్రాజెక్టుల పనులు ఆలస్యం కావడం, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సరిగా ఖర్చు చేయకపోవడమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు. అయితే, పోలవరం ప్రాజెక్టుకు మాత్రం రూ.20,658.71 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ విషయాలు చెప్పారు. తోటపల్లి బ్యారేజ్, తాటిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకాలు, ఎర్రకాల్వ ప్రాజెక్టులకు కేంద్రం నుంచి ఎలాంటి నిధులు బకాయి లేవన్నారు. వరికపూడిసెల ప్రాజెక్టుతో పాటు ఇతర కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించామని, 2025 మార్చి వరకు రూ.20,658.71 కోట్లు విడుదల చేశామని మంత్రి రాజ్‌భూషణ్ చౌధరి లోక్‌సభలో చెప్పారు.

# వీధికుక్కల తరలింపుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. అన్నిరాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు నోటీసులు

ఢిల్లీ-ఎన్‌సిఆర్ వీధుల్లో వీధికుక్కలపై సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది. ఆగస్టు 11న ఈ కేసును విచారించిన భారత అత్యున్నత న్యాయస్థానం, ఢిల్లీ-ఎన్‌సిఆర్ వీధుల్లోని వీధికుక్కలను శాశ్వతంగా డాగ్ షెల్టర్లకు పంపాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ విషయంపై సమీక్ష పిటిషన్ దాఖలైంది. ఈ విషయంపై శుక్రవారం (ఆగస్టు 22) తీర్పు ఇస్తూ, దేశరాజధానిలోని అన్ని కుక్కలకు స్టెరిలైజేషన్ తర్వాత వదిలివేయాలని కోర్టు సూచించింది. దీంతో పాటు, హింసాత్మక కుక్కలను వదలకూడదని కోర్టు స్పష్టంగా చెప్పింది. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని కోర్టు స్పష్టంగా ఆదేశించింది.ఢిల్లీ-ఎన్‌సిఆర్ నుండి వీధి కుక్కలను తొలగించి, వాటిని షెల్టర్ హోమ్‌లలో శాశ్వతంగా ఉంచే విషయంపై సుప్రీంకోర్టు తన తీర్పును వెలువరించింది. మునుపటి ఉత్తర్వులో కొన్ని సవరణలు చేస్తున్నామని కోర్టు తెలిపింది. జాతీయ విధానాన్ని చర్చించడానికి వీలుగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను పార్టీలుగా చేర్చుకున్నామని జస్టిస్ విక్రమ్ నాథ్ అన్నారు.సుప్రీంకోర్టు తన ఉత్తర్వులను సవరించి, కుక్కలను వదలడంపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు పేర్కొంది. రేబిస్ మరియు ప్రమాదకరమైన కుక్కలను వదలకూడదని కోర్టు పేర్కొంది. పట్టుకున్న కుక్కలకు టీకాలు వేసి, తరువాత వదలాలని కోర్టు పేర్కొంది. దీంతో పాటు, అనారోగ్యంతో ఉన్న, దూకుడుగా ఉండే కుక్కలను షెల్టర్ హోమ్‌లలో మాత్రమే



ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కుక్కలకు ఎక్కడ పడితే అక్కడ ఆహారం పెట్టకుండా ప్రత్యేక ప్రాంతంలో ఒక నిర్ణీత స్థలాన్ని ఏర్పాటు చేయాలని కోర్టు పేర్కొంది.బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కుక్కల పట్టుకునే బృందం పనిని అడ్డుకునే వ్యక్తికి రూ.25,000 జరిమానా, ఒక స్వచ్ఛంద సంస్థకు రూ.2 లక్షల జరిమానా విధించాలని కోర్టు ఆదేశించింది. నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఫిర్యాదులు నమోదు చేయడానికి హెల్ప్‌లైన్‌ను ప్రారంభిస్తామని కోర్టు తెలిపింది. జంతు ప్రేమికులు కుక్కలను దత్తత తీసుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని కోర్టు సూచించింది.


## అరెరె.. పేద, మధ్యతరగతి వర్గాలకు మరో దెబ్బ..



హైదరాబాద్: టమోటా ధరలు మరోసారి పైచూపు చూస్తున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో టమోటా ధర విపరీతంగా పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల క్రితం కిలో రూ.20 నుంచి 30 వరకు ఉండగా.. ఇప్పుడు హోల్‌సేల్ మార్కెట్‌లో రూ.60 నుంచి 70కి అమ్ముడవుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో సప్లై తగ్గి ఈ ఆకస్మిక ధర పెరుగుదలకు కారణమైనట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు వచ్చే టమోటాల పరిమాణం సాధారణ ఇన్‌ఫ్లోలో సగం కంటే తక్కువగా ఉందని.. దీని వల్ల కొరత ఏర్పడి ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.వర్షాలు కొనసాగి సప్లై సమస్యలు పరిష్కారం కాకపోతే.. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రిటైలర్లు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న ఖర్చులు ఇప్పటికే గృహ బడ్జెట్‌లను దెబ్బతీస్తున్నాయి. అనేక కుటుంబాలు రోజువారీ ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయి. ముఖ్యంగా పేద, మిడిల్ క్లాస్ వర్గాలు.. పెరుగుతున్న కూరగాయల ధరలతో మరింత వర్రీ అవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు టమోటా సరఫరాలో జాప్యం కూడా సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని టమోటాలు విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాల్లో కిలోకు రూ.50%-%60 వరకు అమ్ముడవుతుండగా.. ఇతర జిల్లాల్లో ధర రూ.35 నుంచి 45 మధ్య ఉంది.

## శ్రీశైలం అడవిలో దాడి కేసులో ట్విస్ట్..!

### పవన్‌కు పోలీసుల షాక్..!



అమరావతి :శ్రీశైలం అడవుల్లో అర్ధరాత్రి అటవీ సిబ్బందిపై దాడి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. శ్రీశైలం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి అటవీ సిబ్బందిని బంధించి కార్లలో తిప్పుతూ దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇదే విషయాన్ని అటవీ సిబ్బంది కూడా ప్రెస్ మీట్ పెట్టి మరీ చెప్పడంతో పాటు సాక్ష్యాలు కూడా విడుదల చేశారు. దీంతో డిప్యూటీ సీఎం కమ్ అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే బుడ్డాపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసు పెట్టాలని ఆదేశించారు.అయితే ఈ వ్యవహారంలో పోలీసులు మాత్రం టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఏ2గా మాత్రమే పెట్టి జనసేన నేత అశోక్ రౌత్ ను మాత్రం ఏ1గా పెట్టి కేసు నమోదు చేశారు. దీంతో ఈ వ్యవహారం ప్రాధాన్యం సంతరించుకుంది. టీడీపీ ఎమ్మెల్యేను తప్పించేందుకే ఈ కేసులో ఏ2గా పెట్టారని, తమ పార్టీకి చెందిన నాయకుడిని ఏ1గా పెట్టారని జనసేన శ్రేణులు మండిపడుతున్నాయి. అలాగే వీరిద్దరిపైనా బెయిలబుల్ కేసులే పెట్టడం మరో విశేషం.శ్రీశైలం అడవుల్లో అర్ధరాత్రి తమను బంధించి కొట్టడంపై అటవీ శాఖ అధికారులు మంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన బాధ్యులపై కేసు నమోదు చేయాలని ఆదేశారు. ఇచ్చారు. అలాగే నిన్న కేబినెట్ భేటీకి ముందు మంత్రి లోకేష్, కేబినెట్లో సీఎం చంద్రబాబు కూడా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ తెల్లారే సరికి సీన్ మారిపోయింది. జనసేన నేత అశోక్ రౌత్ ను ప్రధాన నిందితుడిగా చేర్చి పోలీసులు కేసు నమోదు చేయడంపై విమర్శలు వస్తున్నాయి.సీసీ ఫుటేజ్ లో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దాడి చేస్తున్న దృశ్యాలు ఉన్నా ఆయన్ను ఏ2గా పెట్టడం, జనసేన నేతను ఏ1గా పెట్టడం ఏంటన్న చర్చ జరుగుతోంది. అలాగే వీరిద్దరిపైనా బెయిల్ లభించేలా కేసు పెట్టడంపైనా విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రభుత్వం మాత్రం దీనిపై మౌనం వహిస్తోంది.


## వరంగల్ రైల్వే స్టేషన్‌లో తప్పిన పెను ప్రమాదం.. ప్రయాణికులు పరుగు.. ఏం జరిగిందంటే..

హైదరాబాద్: ఎప్పటి లాగే వరంగల్ రైల్వే స్టేషన్‌కు ప్రయాణికులు చేరుకున్నారు. ఒక్కసారిగా అటుగా వస్తున్న ట్రైన్ ప్రహారీని ఢీ కొట్టింది. దీంతో ప్రయాణికులు ఉలిక్కిపడి.. ఏదో జరుగుతుంది అని అక్కడ నుంచి పారిపోయారు. ఒకరిని చూసి మరొకరు అక్కడ ఒక్కరు కూడా లేకుండా పరుగు పెట్టారు. ఇంతకు అక్కడ ఏం జరిగింది..? ప్రయాణికులు అంతగా భయపడాల్సిన సంఘటన ఏమై ఉంటుంది..? అనే పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి.వరంగల్ రైల్వే స్టేషన్‌లో ఒక పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. సాధారణంగా ఈ స్టేషన్‌లో ప్రయాణికుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజు వేలాది మంది తమ గమ్యస్థానాలకు వెళ్లడానికి ఈ స్టేషన్‌ను ఉపయోగిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఇది కేంద్ర స్థానం కాబట్టి.. చాలా మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే నేడు రైల్వే స్టేషన్‌లో అనుకోని సంఘటన చోటుచేసుకుంది. గోదాములో యూరియా బస్తాలను దించి వెళ్తున్న ఒక గూడ్స్ రైలు నియంత్రణ కోల్పోయి స్టేషన్ ప్రాంగణంలోని రక్షణ గోడను ఢీకొట్టింది. ఒక్కసారిగా గోడ కూలిపోవడంతో అక్కడున్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురై పరుగులు తీశారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టకరం. గోడ ధ్వంసమైనప్పటికీ.. ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగకుండా రైల్వే అధికారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సాధారణంగా గూడ్స్ రైళ్లకు కేటాయించే ట్రాక్‌లు, వాటి వేగ నియంత్రణ, సిగ్నల్ వ్యవస్థల పర్యవేక్షణలో నిర్లక్ష్యం చోటు చేసుకుంటే ఇలాంటి ప్రమాదాలు జరగవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.రైల్వే భద్రత అనేది అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రయాణికులు కూడా వారికి సహకరించాల్సిన అవసరం ఉంది. ఇక స్టేషన్‌లో అనవసరంగా గుమిగూడకుండా ఉండటం, సిగ్నల్ హెచ్చరికలను పాటించడం వంటి అంశాలు పాటిస్తే ప్రమాదాల అవకాశాలు తగ్గుతాయి. ఇదే కాకుండా, స్టేషన్ పరిసరాల్లో ఉన్న గోడలు, రక్షణా వలయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఘటన తర్వాత అధికారులు సాంకేతిక కారణాలు ఏవైనా ఉన్నాయా, లేక మానవ తప్పిదం వలన జరిగిందా అనే అంశాలపై దర్యాప్తు చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం



కాకుండా అవసరమైన సాంకేతిక మార్పులు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. అంతే కాకుండా ప్రయాణికులు రైల్వే స్టేషన్‌లో ఒక ఫ్లాట్ ఫామ్ నుంచి మరో ఫ్లాట్ ఫాంకు వెళ్లే సమయంలో ట్రాక్ ద్వారా కాకుండా.. ఫూట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీని వల్ల అకస్మాత్తుగా వచ్చే ట్రైన్స్ ఢీ కొనే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ స్టేషన్‌లో ప్రస్తుతం అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.

## బీ టెక్ కాలేజీల్లో ఫీజుల పెంపుపై.. కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు పాత ఫీజులే బీ టెక్ కాలేజీల్లో అమలులో ఉంటాయని కౌన్సెలింగ్ నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు కూడా ఆయా కాలేజీల్లో జాయిన్ అయ్యారు. దీంతో గత సంవత్సరం ఎలాంటి ఫీజులు వసూలు చేశారో.. ప్రస్తుతం కూడా అవే ఫీజులు వసూలు చేశారు. ఆ ఫీజులకే విద్యార్థులు అడ్మిషన్లు కూడా తీసుకున్నారు. అయితే ఎప్పటి నుంచో ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాలు ఫీజులు పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా.. వీటిపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలల్లో ఫీజుల పెంపుపై ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఫీజుల పెరుగుదల కేవలం యాజమాన్యాల డిమాండ్ ఆధారంగా కాకుండా.. ఆయా కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్య నాణ్యత, ప్రమాణాలను బట్టి మాత్రమే నిర్ణయించబడుతుందని పేర్కొంది. దీనికి సంబంధించి ప్రభుత్వం కొత్త నిబంధనలను జారీ చేసింది. ఇప్పటికే ప్రవేశాలు, తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ఈ కొత్త విధానం ప్రాధాన్యతను సంతరించుకుంది. విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతోనే ఈ మార్పులు తీసుకొచ్చినట్లు ప్రభుత్వం పేర్కొంది.కొత్త ఉత్తర్వుల ప్రకారం, ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులను నిర్ణయించే ముందు అనేక అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది. విద్యార్థుల హాజరుశాతం, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, పరిశోధనల వైపు విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి ఇందులో ఉన్నాయి. అలాగే.. కళాశాలలు ఇస్తున్న విద్య నాణ్యత, విద్యార్థులకు లభించే ప్లేస్‌మెంట్ అవకాశాలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్‌లు, ప్రభుత్వ నిబంధనల అమలును కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని.. ఒక సమగ్రమైన నివేదిక ఆధారంగానే ఫీజుల పెంపుపై నిర్ణయం ఉంటుంది.ఈ విధానం వల్ల నాణ్యమైన విద్యను అందించే కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే సమయంలో.. తక్కువ ప్రమాణాలతో నడుస్తున్న కళాశాలలకు ఫీజుల పెంపు ఆశించినంతగా ఉండకపోవచ్చు. ఇది ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాలను పెంచుతుందని ప్రభుత్వం భావిస్తోంది. విద్యార్థులు ఇకపై కేవలం ఫీజుల ఆధారంగా కాకుండా.. కళాశాల నాణ్యతను బట్టి ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మార్పుల వల్ల తెలంగాణలో ఇంజనీరింగ్ విద్య మరింత పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు కళాశాలల ఎంపికలో ఈ కొత్త నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.ఏటా లక్షల్లో విద్యార్థులు బీటెక్ పూర్తి చేసుకొని బయటకు వస్తున్నారు. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ అనేవి కొంత మందికి మాత్రమే వస్తున్నాయి. రాని వాళ్లు బయట మార్కెట్లో ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నారు. చదివిన చదువుకు సంబంధం లేకుండా ఉద్యోగాలు చేసే వారు ఇప్పటికే చాలా మంది ఉండగా.. కొత్తగా వచ్చే వారితో ఆ సంఖ్య పెరుగుతోంది. దీనికి గల కారణం విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, నాణ్యమైన విద్య లేకపోవడమే. దీనిలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీని ద్వారా విద్యార్థులకు మంచి ఎడ్యుకేషన్ లభిస్తుందనేది ప్రభుత్వ భావన.

## లక్కీ భాస్కర్ సినిమా తరహాలో.. ఆ బ్యాంకులో భారీ మోసం.. ఊహించలేరు..

హైదరాబాద్: మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్బీఐ శాఖలో భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. బ్యాంక్ అంతర్గత తనిఖీలలో భాగంగా రూ. 4 కోట్ల అవకతవకలు బయటపడ్డాయి. ఈ ఘటనలో ప్రధాన అనుమానితుడైన క్యాషియర్ పరారీలో ఉన్నాడు. ఇలాంటి మోసాలు పెరగకుండా బ్యాంకులు, కస్టమర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. బ్యాంకులు నిరంతర తనిఖీలు, సాంకేతిక భద్రతను మెరుగుపరచాలి. కస్టమర్లు తమ ఖాతా వివరాలను తరచూ తనిఖీ చేసుకుంటూ.. పిన్‌లు, వన్ టైం పాస్ వర్డ్స్ ఎవరితోనూ పంచుకోకూడదు.మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు పట్టణంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో వెలుగులోకి వచ్చిన భారీ ఆర్థిక మోసం స్థానికులను, కస్టమర్లను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. బ్యాంక్ అంతర్గత తనిఖీలలో భాగంగా అధికారులు, సుమారు రూ. 4 కోట్ల విలువైన ఆర్థిక అవకతవకలను గుర్తించారు. ఈ మోసంలో బంగారం రుణాలు, డిపాజిట్లు, నగదు లావాదేవీలలో భారీ గందరగోళం బయటపడింది. ఈ ఘటనలో ప్రధాన అనుమానితుడైన క్యాషియర్ అప్పటి



నుంచి కనిపించకుండా పోవడం అతని పాత్రపై అనుమానాలను మరింత బలపరిచింది. పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.ఇలాంటి ఆర్థిక మోసాలు ఇప్పుడు సినిమాల్లో మాత్రమే పరిమితం కాకుండా.. నిజ జీవితంలో కూడా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మోసగాళ్లు వ్యవస్థలోని చిన్నపాటి లోపాలను గుర్తించి, వాటిని తమ స్వార్థానికి వాడుకుంటున్నారు.ఫేక్ అకౌంట్స్ సృష్టించడం, తప్పుడు లావాదేవీలు చూపించడం, లేదా రద్దు చేసిన రుణాలను సైతం తమ ఖాతాలోకి మళ్ళించుకోవడం వంటి పద్ధతులు ఇప్పుడు సర్వసాధారణంగా మారాయి. ఈ మోసాలు బ్యాంకింగ్ వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా.. ప్రజల కష్టార్జితానికి కూడా ముప్పుగా మారుతున్నాయి. చెన్నూరు ఘటన తర్వాత, కస్టమర్లు తమ పొదుపులపై ఆందోళన వ్యక్తం చేస్తుండగా.. అధికారులు వారికి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.ఇటువంటి మోసాలను నివారించడానికి బ్యాంకులు, కస్టమర్లు ఇద్దరూ అప్రమత్తంగా ఉండాలి. కేవలం వార్షిక ఆడిట్‌లపై ఆధారపడకుండా.. ప్రతి శాఖలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలను నిర్వహించాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉంది. లావాదేవీల ధ్రువీకరణకు బయోమెట్రిక్ విధానాలు, మల్టీ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ వంటి అత్యాధునిక టెక్నాలజీలను అమలు చేయాలి.కీలక హోదాలో ఉన్న సిబ్బంది లావాదేవీలను నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఒకే వ్యక్తి ఎక్కువ కాలం ఒకే పోస్ట్‌లో పనిచేయకుండా చూసుకునే బాధ్యత కూడా బ్యాంకులదే. అసాధారణమైన లావాదేవీలను వెంటనే గుర్తించే విధంగా సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉంది.

# Green Leap: Biostimulants to redefine sustainable farming

As the world grapples with the dual challenges of climate volatility and soil degradation, India is quietly scripting a new chapter in agricultural transformation. At the heart of this transition are biostimulants — naturally derived agri-inputs that empower plants to thrive under stress, improve nutrient use efficiency, and enhance yields without resorting to synthetic chemicals or pest control agents.Biostimulants are sourced from seaweed extracts, humic and fulvic substances, amino acids, vitamins, and beneficial microbes, making them an essential component of both smallholder farms and export-driven plantations. Unlike conventional fertilisers or pesticides, biostimulants work by activating the plant's internal physiological functions, promoting resilience and performance in a climate-stressed environment. With rising acceptance in both organic and conventional systems, biostimulants are poised to redefine sustainable farming in India.The Indian biostimulant market is projected to reach USD 1.13 billion by 2032, growing at a CAGR of 15.64 per cent. This growth is driven by increasing demand for sustainable agricultural practices, Government support for eco-friendly inputs, and the need for climate-resilient crops. Biostimulants offer a promising solution to these challenges, enabling farmers to improve crop yields while reducing their environmental footprint.India's rich biodiversity, vast arable land, and cost-efficient R&D capabilities make it a natural leader in bioluminescent innovation and exports. Indian companies already supply biostimulants to over 45 countries, with growing traction across Europe, Latin America, and Africa-regions aligning their policies with regenerative agriculture and sustainability goals. Forward-thinking Indian manufacturers are securing international certifications, such as REACH, ISO, EU 2019/1009, and GMP, to meet global compliance benchmarks.India's Micro, Small, and Medium Enterprises (MSMEs) are at the forefront of the biostimulant surge, fostering localised innovations and last-mile delivery. However, many MSMEs face challenges such as high compliance costs, regulatory complexity, and limited access to testing infrastructure. To unlock the sector's full potential, stakeholders are advocating for a dedicated MSME-centric bio-input policy that includes:

Public-funded bioefficacy testing centers across Agro-climatic zones

Tiered licensing mechanisms for faster and more affordable approvals

Subsidised data generation schemes for regulatory and export compliance

Harmonised global standards to facilitate smoother trade accessThe Indian Council of Agricultural Research (ICAR) holds a transformative role in democratising biostimulant technology. ICAR can play a crucial part in developing Standard Operating Procedures (SOPs), validating crop-specific manufacturing protocols and bioefficacy benchmarks, and providing low-cost access to data and formulations for MSMEs. Such institutional support can reduce India's dependence on proprietary foreign technologies, encourage open innovation, and build science-backed scalability across domestic and international markets.To consolidate its position as a global biostimulant hub, India must now take bold policy steps. This includes:

Export subsidies under the Agri Export Policy

Eco-labelling and blockchain-based traceability frameworks


Public-private R&D partnerships tailored to regional crop needs

Bilateral trade agreements on sustainable input exchange

Already, Indian firms are exporting biostimulants to countries like Bangladesh, Vietnam, UAE, Egypt, Spain, and Kenya, with over 40 registered formulations and a growing global footprint. India's green leap is not just a possibility; it's a reality that's unfolding before our eyes. With biostimulants at the forefront of this transformation, India is poised to cre-

# A new chapter for forest rights implementation

The tribal communities must be involved in the initiatives concerning forests conservation and tribal welfare. Their absence in implementation of these schemes could harm forest health, environmental sustainability and impact ecological future of the whole country Ministry of Tribal Affairs (MoTA) admittedly administers the Forest Rights Act 2006 (FRA) legislated with the laudable objectives of recognition and vesting of Forest Rights in Forest Dwelling Scheduled Tribes (FDSTs) & Other Traditional Forest Dwellers (OTFDs) and their communities, their empowerment, and sustainable management and utilisation of forests and forest resources.While recognition of individual forest rights commonly called as grant of 'patta' became a priority item for obvious reasons, the CFR Guidelines (CFRG) for management of Community Forest Resources got issued in September 2023. An analysis of these guidelines along with the "Consolidated Guidelines for FRA related initiatives under Pradhan Mantri Janjatiya Unnat Gram Abhiyan (PM-JUGA)" also issued by MoTA in September 2024 reveals several key issues that suggest the need to rectify significant disconnects between the guidelines and the fundamental principles behind FRA.Notwithstanding some of the apparent legal and factual inaccuracies in the CFRG that create confusion and may allow incorrect implementation on the ground, the major ones are an incorrect mention of the section for recognition and vesting of forest rights, and the statement that land is "vested in a community" under FRA.This is contrary to the actual legal position that FRA vests 'forest rights' and does not grant ownership of the forest land. The CFRG also appears to expand the scope and authority of the Gram Sabha and other institutions beyond what is stipulated in the FRA. It declares "deemed replacement", by the Community Forest Resource Management Committees (CFRMCs) created by Gram Sabha, of all existing non-statutory forest management committees that are formed under various state Government's authorities for forest areas under forest department's occupation and management.Community Forest Resource Rights (CFRR) that include management are applicable only for a specific category of forest area, defined as a Community Forest Resource and further elaborated as "customary common forest land" within village's traditional and customary village boundary.The customary common land is, in fact, a unique entity. It is land under the collective occupation of a community. On such lands, rights are shared, with specific uses like grazing or gathering minor forest produce determined by community norms rather than individual claims. Further, the land is managed through traditional practices and rules, not formal laws, and its use and management are guided by the community's established traditions and needs. In consonance with these characteristics, FRA mandates that the forest area eligible for CFRR must be in the occupation of the claimant community before 13-12-2005 and also that the community must have been protecting and conserving the same for sustainable use.FRA, through its section 3(1)(i), intended to formalise the management of customary common forest lands and empower the concerned occupant community of FDSTs and/or OTFDs for the purpose. The guidelines, in contrast, authorise a Gram Sabha's committee i.e. CFMRC to manage CFRR and deprive, ironically, the eligible communities from CFRR as also from the potential empowerment under section 5 of the FRA. Some customary common forest lands that could fulfil the criteria of 'community forest resource' but have been left out could be shamlat forests in Himachal Pradesh, Van Panchayats in Uttarakhand, community-managed areas in the Northeast, and Gairans and Sacred Groves in forest lands. The current recognition of CFRR, in contrast to the above, is being done on forest lands in the possession and management of the Forest Department which are, in fact, ineligible for CFRR. This illegality, if allowed to continue, is not only going to breed a rift between people and the Government creating potentially a fertile ground for undesirable elements but also harm the sustainability of the forest resources in the long run.PM-JUGA FRA's strong focus on achieving "saturation" through digitalisation and potential area mapping prioritises quantity over quality. MoTA itself had used the plank of the need for considerable qualitative improvement in FRA's implementation nationwide to get a stay on the order for eviction of individuals with rejected claims in the Hon. Supreme Court WP No. 109/2008 (Wildlife First vs Union



of India and Ors.).Considering the currently prevalent implementation situation in various states and especially regarding that related to community forest resource rights, the proposed approach risks overlooking robust, on-ground verification and may legitimise past errors in legacy data without a clear mechanism for correction or auditing already granted titles.The guidelines apparently foster a parallel bureaucratic centralisation keeping the institution and domain knowledge of the forest department out of the scheme of things. The creation of FRA Cells and transfer of the role and responsibilities of drafting and implementing Community Forest Resource management plans (CFRMP) to "technical partners", with centralised financial approval from the Government of India level, sidelines even the authority of such FDST and OTFD communities that have traditionally been managing the customary common forest lands. Such attempts amount to serving the interest of outside groups to the disadvantage of actual beneficiaries and their empowerment.Funding priorities for CFRMP lean heavily toward development-focused activities and activities like constructing check dams and storage buildings, with a notable absence of specific, enforceable safeguards ensuring ecological improvement, monitoring, and impact assessment. The accountability framework is primarily centred on financial compliance and progress reports, not substantive ecological outcomes.The negative outcomes in some areas under CFRRs include overexploitation of resources, illegal fellings, frequent forest fires, and the emergence of middlemen in minor forest produce trade. Gadchiroli district, for example, has a huge area under CFRR, though recognised without fulfilment of the necessary statutory criteria for the same. It suffers today, however, with the highest occurrence of forest fires in the country as reported by the Forest Survey of India in its latest two consecutive State of Forest Reports. There is no system of data management in the zilla parishad office to assess, monitor and act on various parameters eg. exploitation of minor forest produce and specifically bamboo despite reported cases of its over-exploitation.Without proper oversight and a clear framework for sustainable management, the dual objective of the FRA of empowering the communities of FDST & OTFD and sustainability of forest resources cannot be met. The guidelines should be amended to correct inaccuracies and align the powers of the FDST and OTFD Communities vis a vis that of the Gram Sabha within the explicit provisions of the FRA for the honestly determined community forest resource areas. Further, rights' recognition needs to be balanced with long-term forest conservation and sustainability in the interest of genuine beneficiaries of FRA. Without these critical adjustments, there is a risk that the PM-JUGA initiatives also, despite their significant investment and noble intent, may inadvertently perpetuate the flaws of past FRA implementation, leading to the erosion of forest resources and a missed opportunity for true conservation aligned with tribal welfare.The mass scale recognition of CFRRs on inherently ineligible forest lands under Forest Department' occupation, governance, and management under working plans is breeding conflicts whose benefits are taken by undesirable elements. While streamlining of both the guidelines is a must to ensure sustainability through genuine, community-led, and ecologically sound interventions, the previously granted CFRRs also need to be revisited to ensure they are legally tenable; and the forests, our national wealth, do not suffer the impact of any overreach and contradictions.Avoiding associating Forestry sector in such initiatives will do little to serve the dual objectives of tribal welfare and forest conservation and would risk over-extraction and other practices that could harm forest health and sustainability impacting not just the local stakeholders but the ecological future of the whole country.

# The new normal: A cautious thaw in Indo-China relations


A cautious but pragmatic turn in the India-China relationship is underway. After years of heightened tensions and military standoffs in the Himalayas, both nations are demonstrating signs of a mutual desire to de-escalate and normalise ties. It started with the October 2024 Border Patrol Agreement, which was a pivotal moment. It enabled troop disengagement and the establishment of buffer zones, effectively restoring a degree of stability on the contested Line of Actual Control (LAC). While a complete resolution remains elusive over the last seven decades, this move has paved the way for renewed high-level political dialogue post the 2020 standoff.More importantly, in today's volatile geopolitical realities, despite the strategic frictions, economic relations between the two countries are booming. Beijing has re-emerged as India's largest trading partner in fiscal year 2024, yet a significant and widening trade deficit remains a key concern for New Delhi. Both nations recognise the need for economic stability, with China recently loosening export curbs on key items like urea to India.However, this "thaw" isn't happening in a vacuum; a shifting global landscape, particularly a new wave of protectionism from the U.S. under the Trump Administration, appears to be a factor encouraging both India and China to find common ground. Their shared interest for regional stability is perhaps pushing them towards a rapprochement, even as they remain strategic competitors.Diplomatic Momentum: A Phased EngagementRecent diplomatic activity in New Delhi, vis-à-vis Beijing, highlights a significant and coordinated shift in how China & India are approaching their relationship. It is worth highlighting that the objectives of both nations in achieving a degree of peaceful coexistence may be at variance. While China would want to leverage the relatively adverse stance of the US against India and bring India back within its sphere of influence, for New Delhi, Beijing sybmolises a nation on which it has critical trade dependencies both for its consumers and exporters. Additionally, the recent faceoff with Pakistan would have forced the China hawks in South Block to sober up and reassess India's strategic priorities.

A Tiered Approach

The meetings of NSA Ajit Doval with Wang Yi, served as a critical component in this diplomatic reconfiguration. It was the highest-level in-person exchange since the standoff, and Doval's public statement that the "borders have been quiet" was a crucial signal. His role was to test the waters and formally acknowledge the de-escalation on the ground, hence setting precedence for further higher-level dialogue.The diplomatic engagement also saw EAM Jaishankar shaking hands with President Xi which was reciprocated with Wang Yi's meeting with Prime Minister Modi. This was a clear indication that both sides are serious about moving past the stalemate. Both nations sense an opportunity to address their national interests through tactical cooperation as the West remains embroiled in a state of confusion.These meetings reveal a deliberate and serious effort to restore relative normalcy. The message seems clear; while competition and strategic differences shall persist, both nations are committed to ensuring that they are managed through structured, high-level dialogue rather than military confrontation.What could India ideally seek from this thaw, and what can it realistically achieve, given China's opportunistic approach? India's top priority shall remain a permanent and clearly demarcated border settlement to put an end to recurrent tensions. New Delhi shall also seek to close the massive trade deficit by increasing its exports to Beijing and gaining better market access. While India would prefer that China eases its "string of pearls" strategy, which involves developing ports and infrastructure in neighboring countries like Pakistan, Sri Lanka and Myanmar, it would settle for a shared hegemonic relation with China when it comes to South Asia as seen in the early decades of independence.While India may have such legitimate aspirations, the realistic outcome of the recent reproachment may be a little more sobering. A full border settlement shall remain an enigma as it has been since the McMohan Line was drawn. New Delhi will likely have to be content with continued de-escalation and the management of friction points. On the economic front, while dialogue on trade may continue, China, as an opportunistic player, is unlikely to sacrifice its economic superiority for understandable reasons. While India might achieve some minor gains, such as selective market access for specific products, the overall trade deficit is likely to persist unless Indian manufacturers create significant competitive advantages for themselves through cutting-edge innovation. Finally, like all nation-states, China's foreign policy is driven by its own strategic goals. It is unlikely to halt its activities in the Indian Ocean Region (IOR). India's best bet would be to ensure that it is able to offer value to its neighbours while enhancing its influence over the Sea Lines of Communication in the IOR.The path ahead is complex, balancing economic necessities with competitive interests. The goal is to ensure differences do not escalate into disputes, and competition does not devolve into conflict, while ensuring long-term strategic interests are not abandoned. It's a delicate dance, and the world is watching.


# Dissent voice irrelevant in the Parliament

The PM's silence in the Rajya Sabha was not just a procedural lapse — it was a grave insult to the federal character of our democracy. The House of States was treated with utter contempt. I personally had to fight for this billThe monsoon session, which ended today on the 21st of August, has been a total washout. Before the session, the Pahalgam tragedy happened, and Operation Sindoor was launched. Many issues begged the question. A special session was demanded to understand the national implications of war. Instead of responding to the genuine demand of the opposition, dates were announced in advance to avoid holding the session. So much speculation, rumour and deliberate misinformation gave rise to fear and insecurity across India. To compound the injury, on the very first day of the session, Rajya Sabha Chairman Jagdeep Dhankhar abruptly resigned after chairing a half-day of Parliament. There was no clarity. It contributed to more confusion and more speculation. As of now, he has vanished, and we have no idea what has happened to him. No visuals, no accountability. The arrogance in governance belittles the country's second most important constitutional position. If he was so unwell, why was he not made to resign before the session began?Issues of grave public importance were brushed under the carpet in the Upper House. In this unprecedented situation, the opposition remains resolute in raising questions and conducting its constitutional duties, even as the government delayed discussions on Operation Sindoor by a week. The Prime Minister goes abroad on foreign visits. The Prime Minister chose to skip his address to the Rajya Sabha entirely. Since Independence, every Prime Minister, regardless of party, has honoured the convention of addressing both Houses on matters of national importance. Today, that convention lies ignored.The PM's silence in the Rajya Sabha was not just a procedural lapse — it was a grave insult to the federal character of our democracy. The House of States was treated with utter contempt. I personally had to fight for this bill. The Income Tax (No. 2) Bill, 2025 — which has serious implications for every taxpayer in India — was passed in just three minutes. This bill gives tax authorities sweeping powers to intrude into citizens' privacy — emails, digital records, social media accounts — during surveys and searches. Instead of strengthening safeguards — what are the safeguards? How do you protect data? None of these questions has been answered.This Government is legalising surveillance and trying to make India a police state. Tax terrorism on the middle class has unfortunately become the hallmark of this government. They guillotined 12 bills — without debate and accountability — such as the Mines and Minerals (Development and Regulation) Amendment Bill, 2025, the Manipur GST (Amendment) Bill, and others. These were pushed through in under 15 minutes each, some in just 5 minutes. Even the crucial Statutory Resolution on the continuation of President's Rule in Manipur, which has grave political implications, was passed practically in half an hour without substantive discussion. Parliament was reduced to a rubber stamp. On the last day, in the Rajya Sabha, the Promotion and Regulation of Online Gaming Bill, 2025, was passed without any discussion; neither was the Bill discussed nor were any amendments proposed by the members entertained. This shows how the BJP is systematically weakening parliamentary democracy.It is the responsibility of the government to run the House, and it is the opposition's responsibility to raise matters that have grave repercussions for the people. Raising matters of disenfranchising lakhs



of voters in Bihar through Special Intensive Revision (SIR) of electoral rolls, and protesting inside and outside the House, got no response from the government. We knocked at the doors of the Supreme Court, on the deletion of 65 lakh voters, largely from vulnerable communities, under SIR. The Election Commission of India (ECI) and the government had to step back when the Honourable Court directed the former to publish the electoral list of deleted voters in a machine-readable format. This is tantamount to ceding administrative authority to the judiciary because of the inherent inefficiency and lack of accountability of the executive.The BJP and the ECI have no answers to the Leader of the Opposition in both the Lok Sabha and the Rajya Sabha. The vote chori, which now resonates, shows that it has been orchestrated, and the electoral process subverted. The government is trying to brazen it out, but only compounds the injury. The ECI is now viewed as the "Evasive Commission of India".On the penultimate day of the session, the government brought in the 130th Constitutional Amendment Bill and two other bills to remove the PM, Ministers, and CMs, without consulting the opposition. These bills were neither on the List of Business nor were they discussed in the Business Advisory Committee, which actually steers parliamentary proceedings, thus undermining the people's mandate. And it was one more stone in subverting democratic structures.This is a conspiratorial attempt to dislodge elected governments at the whims and fancies of ED, CBI and police officers. It strips citizens of their right to elect or vote out a government of their choice, handing that power to ED–CBI officers controlled by the ruling regime. A "kill switch" for opposition regimes: forget backdoor horse-trading. With this Bill, the BJP can topple opposition governments within 30 days, weaponising arrests to destabilise democracy itself. It seeks to dismantle the basic structure of the Constitution and severely undermines the judiciary, which alone has the authority to decide guilt or innocence based on evidence. The morality argument put out by the BJP lacks credibility and raises more questions than answers. Every politician faces false cases. Even the PM in the framework is only illusory because it has not been spelt out who arrests the Prime Minister and who is the authority that can execute this.A constitutional amendment requires 363 MPs in the Lok Sabha. The BJP's Nitish–Naidu–dependent alliance has barely 293, while the opposition bloc has 234. How did the government even perceive that they would be able to implement or execute this in Parliament? It only goes to prove that it is yet another diversionary tactic from the vote-chori issue which has already resonated across the nation. It is not a reform. It is not a regulatory bill. It is only to terrorise and strikes at the heart of democracy, violating the very core of the Constitution and trampling on the will of the people. Ideally, it should have concluded on a positive note with the government willing to be accountable, transparent and democratic. This is the self-goal that the BJP has achieved.







# బీస్ట్ మోడ్ ఆన్.. ఆసియా కప్ ముందు రింకూ సంచలనం!



ఆసియా కప్ కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న రింకూ సింగ్ యూపీ టీ20 లీగ్‌లో సంచలనాలే హద్దుగా చెలరేగిపోయాడు. తన తన ఎంపికను సద్వినియోగం చేసుకుంటూ ఉత్తర ప్రదేశ్ టీ20 లీగ్‌లో మెరిశాడు. మెరుపులు మెరిపించాడు. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో మీరట్ మావెరిక్స్ తరపున ఆడిన రింకూ.. గోరఖ్‌పూర్ లయన్స్ జట్టుపై కేవలం 48 బంతుల్లోనే 108 పరుగులు బాదాడు. ఈ ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. రింకూ సింగ్ 225 స్ట్రైక్ రేట్ ప్రత్యర్థులను కంగుతినిపించింది. 168 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన మీరట్ జట్టు ఒకానొక దశలో 38 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన రింకూ సింగ్ కేవలం 65 బంతుల్లో సాహబ్ యువరాజ్(22)తో కలిసి ఐదో వికెట్‌కు 130 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. రింకూ సింగ్ ఫోర్లు, సిక్సర్లతో విధ్వంసం సృష్టించడంతో మీరట్ మావెరిక్స్ 7 బంతులు మిగిలి ఉండగానే 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతకు ముందు గోరఖ్‌పూర్ లయన్స్ జట్టు 167 పరుగులు చేసింది. ధ్రువ్ జురేల్(38), అక్షదీప్ నాథ్(23) రాణించారు. ఆ తర్వాత నిశాంత్ కుష్వాహ 37 పరుగులు చేయడంతో జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది.మరో మ్యాచ్‌లో కాశీ రుద్రాస్ జట్టు కెప్టెన్ కరణ్ శర్మ, అభిషేక్ గోస్వామి అర్ధ సెంచరీల సహాయంతో నోయిడా కింగ్స్ జట్టును 88 పరుగుల తేడాతో ఓడించి తమ మూడో విజయాన్ని నమోదు చేసుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన కాశీ జట్టు తరపున అభిషేక్ గోస్వామి(50), కరణ్ శర్మ(58) తొలి వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. శుభం చౌబే 18 బంతుల్లో 30 పరుగులు చేయడంతో జట్టు స్కోరు 173/6కు చేరింది. 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నోయిడా కింగ్స్ కేవలం 85 పరుగులకే ఆలౌట్ అయింది. కాశీ బౌలర్లలో కార్తీక్ యాదవ్ నాలుగు వికెట్లు, శివ రెండు వికెట్లు పడగొట్టి విజయాన్ని సులభతరం చేశారు.

# వన్డే కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్..?



ఆసియా కప్ 2025 జట్టులో చోటు దక్కని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు వన్డే ఫార్మాట్ సారథ్య బాధ్యతలు అప్పగించే యోచనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మ వారసుడిగా శ్రేయస్ అయ్యర్ వన్డే సారథ్య బాధ్యతలు స్వీకరిస్తాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఫార్మాట్‌కు ఓ కెప్టెన్‌ను ఉంచాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్ భావిస్తున్నాడట. ఇప్పటికే టీ20 సారథిగా సూర్యకుమార్ యాదవ్, టెస్ట్ సారథిగా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వన్డే ఫార్మాట్‌కు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌ను ఎంపిక చేయాలని గంభీర్ ఆలోచిస్తున్నాడని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. అంతేకాకుండా రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉందని, అతను వన్డే ప్రపంచకప్ 2027 వరకు జట్టులో కొనసాగడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐతో పాటు గంభీర్ సమాలోచనలు చేస్తున్నారని గత కొన్ని రోజులుగా చర్చ జరుగుతోంది. అయితే ఈ వార్తలను బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఖండించాడు. అసలు ఇలాంటి చర్చే జరగలేదని స్పష్టం చేశాడు. ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడిన సైకియా.. వన్డే కెప్టెన్సీ మార్పుపై క్లారిటీ ఇచ్చాడు. అలాంటి ఆలోచనే లేదని పేర్కొన్నాడు.వన్డే ఫార్మాట్‌లో శ్రేయస్ అయ్యర్ గణంకాలు అద్భుతంగా ఉన్నాయి. గత వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో అయ్యర్ మెరుగైన ప్రదర్శన చేశాడు. దాంతో అతను కెప్టెన్సీ రేసులో ముందువరుసలో ఉంటాడనేది కాదనలేని వాస్తవం. కానీ అతనికి శుభ్‌మన్ గిల్ నుంచి తీవ్ర పోటీ ఉండనుంది. బీసీసీఐ వర్గాలు కూడా గిల్‌కే అండగా నిలిచినట్లు తెలుస్తోంది.'వన్డేల్లో శుభ్‌మన్ గిల్ సగటు 59. ప్రస్తుతం అతను వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఇటీవలే టెస్ట్ సారథిగా తన సత్తాను నిరూపించాడు. ఇది అతనికి కలిసొచ్చే అంశం. మూడు ఫార్మాట్లకు అతనే కెప్టెన్‌గా ఎంపికవుతాడు. కానీ ఎప్పుడా? అనేది కాలమే నిర్ణయిస్తుంది.'అని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు.

# మన శంకర వర ప్రసాద్ గారు.. మెగా వింటేజ్ లుక్ అదిరింది!





టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవి సినిమాలంటే మాస్ ఆడియన్స్‌కే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌కీ ఒక పండుగ వాతావరణమే. ఆయన కమెడియన్ టైమింగ్, స్టైల్, మాస్ స్క్రీన్ ప్రెజెన్స్ అందరికీ ప్రత్యేకంగా గుర్తుండిపోతాయి. ఇక ఇప్పుడు వింటేజ్ స్వాగ్‌ను తిరిగి చూడబోతున్నట్లు అర్థమవుతుంది. బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన దర్శకుడు అనిల్ రావిపూడి, మెగాస్టార్‌తో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అనుకునే వారందరికీ ఇప్పుడు సమాధానం రాబోతోంది.ఆయన దర్శకత్వంలో వస్తున్న కొత్త మాస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై ఇప్పటికే పెద్ద అంచనాలు నెలకొన్నాయి. 'ఫన్, మాస్, ఫ్యామిలీ ఎమోషన్' అన్నీ మిక్స్ అయి ఉండబోతున్నాయని టాక్. చిరంజీవి 70వ బర్త్‌డే స్పెషల్‌గా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్ గ్లింప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. సినిమాకు "మన శంకర వర ప్రసాద్ గారు" అనే టైటిల్ ఫిక్స్ చేశారు. "పండగకి వస్తున్నారు" అనే ట్యాగ్‌లైన్ జోడించి పండగ మూడ్‌ను మరింత పెంచేశారు.ఈ టైటిల్ చిరంజీవి అసలు పేరైన కొనిదెల శివ శంకర వర ప్రసాద్‌ను రీకాల్ చేస్తూ అభిమానుల్లో ఎమోషనల్ కనెక్ట్ కలిగిస్తోంది. గ్లింప్స్‌లో చిరంజీవి స్టైల్‌గా నడుస్తూ, స్టైల్‌గా స్మోకింగ్ చేస్తూ, తన ప్రత్యేక వాకింగ్ స్టైల్‌తో మాస్ ఆడియన్స్‌ని ఫుల్‌గా ఎట్రాక్ట్ చేశారు. అనిల్ రావిపూడి చెప్పినట్టుగానే వింటేజ్ చిరు స్వాగ్‌ను తిరిగి చూపించారు. చిరంజీవి ఎనర్జీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఈ గ్లింప్స్ హైలైట్‌గా నిలిచాయి.ఈ టైటిల్ గ్లింప్స్‌కి మరో స్పెషల్ హైలైట్ వెంకటేష్ వాయిస్ ఓవర్. ఆయన చెప్పిన డైలాగ్స్ సినిమాకి కావాల్సిన ఫెస్టివ్ టోన్‌ని బలంగా సెట్ చేశాయి. అలాగే భీమ్స్ సిసిరోలియో అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ విన్టేజ్ చిరు సాంగ్స్‌ను రీకాల్ చేస్తూ సూపర్‌గా ఎలివేట్ చేసింది. ఈ భారీ ఎంటర్‌టైనర్‌ని సాహు గరపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు.ఇక సినిమాను సంక్రాంతి 2026కి థియేటర్లలో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మాస్, ఫన్, ఎమోషన్ కలిపిన పర్ఫెక్ట్ పండగ సినిమా రాబోతోందని టాక్. మొత్తం మీద "మన శంకర వర ప్రసాద్ గారు" టైటిల్ గ్లింప్స్ చిరంజీవి అభిమానులకు ఒక పెద్ద గిఫ్ట్‌గా మారింది. 70 ఏళ్ళ వయసులో కూడా ఆ స్టైల్‌లో చిరంజీవిని చూసిన ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. సోషల్ మీడియాలో ఈ గ్లింప్స్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.

# బాలయ్య వ్యక్తి కాదు.. అందుకే విలన్ గా చేస్తున్నా



నందమూరి బాలకృష్ణ పవర్ హౌస్ లాంటి వారంటున్నారు టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి. బాలకృష్ణ ఒక వ్యక్తి కాదని, ఆయనొక శక్తి అని కామెంట్ చేశారు ఆది. నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కలయికలో నాలుగో సినిమాగా అఖండ2 తాండవం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ గా నటిస్తున్నారు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆది, బాలకృష్ణతో కలిసి వర్క్ చేయడం, ఆ ఎక్స్‌పీరియెన్స్ గురించి మాట్లాడారు. బాలయ్య ఒక పవర్‌హౌస్ అని, ఆయన స్క్రీన్ పై ఎలా కనిపిస్తారో, నిజ జీవితంలోనూ ఆయన వ్యక్తిత్వం అలానే ఉంటుందని, ఆయన దృఢ సంకల్పం, కష్టించి పని చేయాలనే తపన ఎంతోమందికి స్ఫూర్తినివ్వడంతో పాటూ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.బాలయ్య నుంచి తాను ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పిన ఆది, బోయపాటి శ్రీను డైరెక్షన్ లో ఓ మ్యాజిక్ ఉంటుందని, బాలయ్య– బోయపాటి కాంబోలో సినిమా అంటే అది నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని, అలాంటి సినిమాలో తనకు ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు ఆది చెప్పుకొచ్చారు. కాగా బోయపాటి దర్శకత్వంలో ఆది గతంలో నటించిన సందర్భాలున్నాయి.ఓ వైపు హీరోగా నటిస్తూ కూడా విలన్ పాత్రలు చేయడంపై కూడా ఆది ఈ సందర్భంగా మాట్లాడారు. మనిషిలో మంచీ, చెడూ రెండూ ఉంటాయని, పాజిటివ్ పాత్రలు మాత్రమే చేస్తుంటే కొంతకాలానికి వాటిపై ఇంట్రెస్ట్ తగ్గుతుందని, కానీ విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి లిమిట్స్ ఉండవని, పైగా విలన్ క్యారెక్టర్ లో నటనకు ఎక్కువ ఆస్కారం ఉంటుందని, అందుకే విలన్ క్యారెక్టర్లు ఇంట్రెస్టింగ్ గా ఉంటాయని పేర్కొన్నారు ఆది.ఇక అఖండ2 విషయానికొస్తే ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ లేటవుతుందని, సినిమా వాయిదా పడటం తప్పదని ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నారు.

# నడుము వయ్యారాలతో ఆశలు రేకెత్తిస్తున్న సిమ్రాన్ చౌదరి!



ప్రస్తుత కాలంలో చాలామంది హీరోయిన్లు సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఫాలోవర్స్‌ను పెంచుకునే పనిలో పడ్డారు. అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరుస గ్లామర్ ఫోటోలతో ఫాలోవర్స్ కి ఊపిరాడకుండా చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా యంగ్ హీరోయిన్లే కాదు సీనియర్ హీరోయిన్లు అలాగే స్టార్ హీరోయిన్లు కూడా ఇలా వయ్యారాలు వలకబోస్తూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే తన అందంతో అభిమానులను మరొకసారి ఆకట్టుకోవడానికి సిద్ధం అయ్యింది సిమ్రాన్ చౌదరి.ఇంస్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. అందులో తన అందాలతో అభిమానులకు ఆశలు రేకెత్తిస్తోంది అని చెప్పవచ్చు. తాజాగా బ్లాక్ కలర్ చీర కట్టుకున్న ఈమె తన మేని ఛాయను ఎలివేట్ చేస్తూ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. పైగా ఒక చేత్తో చీర కొంగును పైకి ఎత్తి.. నడుము వయ్యారాలని చూపిస్తూ..నాభి అందాలను హైలెట్ చేస్తూ గిలిగింతలు పెడుతోంది. ప్రస్తుతం సిమ్రాన్ చౌదరి షేర్ చేసిన ఈ బ్లాక్ సారీ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇవి చూసిన ఫాలోవర్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.సిమ్రాన్ చౌదరి విషయానికి వస్తే.. 1996లో హైదరాబాదులో జన్మించిన ఈ చిన్నది.. హైదరాబాదులోని డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పదవ తరగతి పూర్తి చేసింది. ఆ తర్వాత సెంట్ ఫ్రావిన్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన ఈమె.. నటన పైన ఇష్టంతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. వాస్తవానికి 12 ఏళ్ల వయసులోనే కమర్షియల్ యాడ్స్ లో నటించడం మొదలుపెట్టింది.ఆ తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది.. ఇక 2012లో మిస్ ఆంధ్ర ప్రదేశ్ గా టైటిల్‌ని అందుకున్న ఈ ముద్దుగుమ్మ 2017లో మిస్ ఫెమినా ఇండియా తెలంగాణ అవార్డు సైతం సొంతం చేసుకుంది.మోడలింగ్ చేస్తున్న సమయంలోనే 2014లో వచ్చిన 'హమ్ తుమ్' అనే సినిమా ద్వారా సినీ ఇండస్ట్రీ రంగ ప్రవేశం చేసింది సిమ్రాన్ చౌదరి. ఆ తర్వాత ఈ నగరానికి ఏమైంది, చెక్, బొంభాట్, పాగల్, సెహరి , అథర్వ, ఆ ఒక్కటి అడక్కు , లవ్ మీ వంటి చిత్రాలలో నటించింది. 2024 తర్వాత మళ్లీ ఈ ఏడాది ఒక్క సినిమాలో కూడా అవకాశం అందుకోలేదు ఈ చిన్నది. కనీసం ఇప్పుడైనా దర్శకుల నిర్మాతల కంట్లో పడి అవకాశాలు అందుకుంటుందేమో అని అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తన అందంతో అందరినీ ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. సినిమాలలో మళ్లీ అవకాశాలు అందుకోవాలని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# నటవారసుడంటే పడి చస్తున్న లారిస్సా బోనెస్సి

కింగ్ ఖాన్ షారూఖ్ వారసుడు ఆర్యన్ ఖాన్ తెరకెక్కించిన 'ది బాలిలిలిడ్స్ ఆఫ్ బాలీవుడ్' ప్రోమో ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ప్రోమోలో దర్శకుడిగా ఆర్యన్ ఖాన్ ప్రతిభను చూపాడని ఇండస్ట్రీ వర్గాలు ప్రశంసించాయి. ముఖ్యంగా టీజర్ విడుదలైన తర్వాత, కరణ్ జోహార్ – అనన్య పాండే సహా పలువురు సినీ ప్రముఖులు ఆర్యన్‌ను ప్రశంసలతో ముంచెత్తారు. వెబ్ సిరీస్ రాక కోసం ఎగ్జయిటింగ్ గా వేచి చూస్తున్నామని ప్రకటించారు.అయితే ఇండస్ట్రీ వర్గాల నుంచి ప్రశంసల సంగతి అటుంచితే, ఆర్యన్ జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తి లారిస్సా బోనెస్సీ ప్రశంస గురించే ప్రపంచం ఎక్కువగా పట్టించుకుంటోంది. ఆర్యన్ విదేశీ బ్యూటీ లారిస్సాతో డేటింగ్ చేస్తున్నట్లు పుకార్లు చాలా కాలంగా ఉన్నాయి. బ్రెజిలియన్ బ్యూటీ ఆర్యన్ తో సాన్నిహిత్యాన్ని ఎక్కువగా కోరుకుంటోంది. అందుకే ఇప్పుడు లారిస్సా పొగడ్త మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది.ఇంతకీ లారిస్సా ఏమని పొగిడేసింది? అంటే... టీజర్ యూట్యూబ్ లో విడుదల కాగానే... "అన్‌స్టాపబుల్.., సాటిలేనిది.. నిజంగా ప్రపంచంలో ఒ1! గర్వించదగిన ప్రయత్నం.. తక్కువ అంచనాతో ఎక్కువగా రీచ్ అవుతుంది!" అంటూ వ్యాఖ్యను జోడించింది. ఆర్యన్ విషయంలో లారిస్సా మరీ ఇంతగా ఎందుకు ఎమోషనల్ అవుతోంది? అనేది అందరిలో సందిగ్ధతను నింపుతోంది. అసలింతకీ ఆర్యన్ తో లారిస్సా బాండింగ్ ఎలాంటిది? అనేది స్పష్టం కావాల్సి ఉందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు.లారిస్సా బోనెసి ఎవరు? అంటే.. ప్రముఖ నటి కం మోడల్. 1990 మార్చి 28న బ్రెజిల్‌లో జన్మించిన ఈ బ్యూటీ బాలీవుడ్, టాలీవుడ్ కి సుపరిచితురాలు. రాజ్ అండ్ డి.కె 2013 యాక్షన్ కామెడీ 'గో గోవా గాన్'లో కనిపించింది. టాలీవుడ్ లో సాయి ధరమ్ తేజ్ యాక్షన్-కామెడీ తిక్కలో కథానాయికగా ఆడిపాడింది. ఇవేగాక కొన్ని సౌత్ సినిమాల్లోను నటించింది. ఓలే, లాంకోమ్, లెవిస్ వంటి కొన్ని టాప్ బ్రాండ్స్ ప్రకటనల ప్రచారాలలో కూడా భాగమైంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM